# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, ఫిబ్రవరి 21, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



ONE PERSON CAN MAKE DIFFERENCE

B.K. YADAV FOUNDATION






# రాజన్నకు మంత్రి పదవి ఖాయమే..!

**త్వరలో మంత్రివర్గ విస్తరణకు చాన్స్ కోమటిరెడ్డికి కేబినెట్లో చోటు కల్పించాలని కోరుతున్న మునుగోడు ప్రజలు**

( వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )

మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి బెర్త్ దక్కడం ఖాయమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగియడంతో, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గ విస్తరణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈసారి మంత్రివర్గ విస్తరణలో భువనగిరి యాదాద్రి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలని రేవంత్ రెడ్డి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పునర్విభజనలో భాగంగా నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి యాదాద్రి జిల్లాలుగా ఏర్పడిన విషయం తెలిసిందే. ఇప్పటికే నల్లగొండ నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సూర్యాపేట జిల్లా నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండగా, భువనగిరి, యాదాద్రి జిల్లా కు ప్రాతినిధ్యం అన్నది లేకుండా పోయింది. విస్తరణలో భాగంగా రాజన్నకు కేబినెట్లో చోటు కల్పించాలని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు. మునుగోడు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి క్యాబినెట్లో చోటు కల్పించాలని వారు ముఖ్యమంత్రిని కోరుతున్నారు.

### ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే తనదైన మార్కు చూపించిన రాజన్న

### నియోజకవర్గంలో యువతను మత్తులో చిత్తు చేస్తున్న బెల్టు షాపులు బంద్

ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే రాజన్న తనదైన మార్కు చూపించారని పేర్కొంటున్నారు. నియోజకవర్గ పరిధిలోని యువతను మత్తులో చిత్తు చేస్తున్న బెల్టు షాపులను రాజన్న ఒక్క ప్రకటనతో మూసి వేయించారంటున్నారు. ఎక్కడైనా బెల్టు షాపులు నిర్వహిస్తే, వాటిని ప్రోత్సహించేవారు ఎంతటి వారైనా సహించేది లేదని ఆయన విస్పష్టం చేశారు. బెల్టు షాపులు నిర్వహించే వారిపై కొరడా జులిపించాలని పోలీసులకు ఆదేశాలను జారీ చేశారు. నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఎంతో చిత్తశుద్ధి ఉన్న రాజన్నకు మంత్రి పదవి లభిస్తే, మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని స్థానికులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# దక్షిణ 'రింగ్'కూ ఓకే!



### రీజనల్ రింగురోడ్డు దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించేందుకు ప్రతిపాదనలు

### సీఎం రేవంత్ విజ్ఞప్తి మేరకు కేంద్రమంత్రి గడ్కరీ ఆదేశాలు

### భూసేకరణ, విధానపర ప్రక్రియల వేగవంతానికి కూడా ఓకే

### యుటిలిటీస్ తరలింపు భారాన్ని భరిస్తామన్న కేంద్ర మంత్రి

### గడ్కరీ నివాసంలో గంటన్నరపాటు భేటీ అయిన రాష్ట్ర బృందం

న్యూఢిల్లీ, వార్త మిర్రర్: రీజనల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం (చౌటుప్పల్–ఆమన్గల్–షాద్నగర్–సంగారెడ్డి– 182 కిలోమీటర్లు)ను జాతీయ రహదారిగా గుర్తించేందుకు అడ్డంకులు తొలుగిపోయాయి. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని కేంద్రం ఇప్పటికే జాతీయ రహదారిగా ప్రకటించింది. తాజాగా దక్షిణ భాగాన్ని కూడా గుర్తించేందుకు ప్రతిపాదనలు కోరాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారు. మ ుఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర బృందం విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. సీఎం రేవంత్తోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉన్నతాధికారులతో కూడిన బృందం మంగళవారం మధ్యా హ్నం కేంద్ర మంత్రి గడ్కరీని ఆయన అధికారిక నివాస ంలో కలిసింది. సుమారు గంటన్నర పాటు భేటీ అయింది. ఈ సందర్భంగా తెలంగాణలో జాతీయ రహ దారులను విస్తరించాల్సిన ఆవశ్యకతను గడ్కరీ దృష్టికి సీఎం రేవంత్ తీసుకెళ్లారు. ఆర్ఆర్ఆర్తోపాటు ఇతర రోడ్లకు అనుమతి ఇవ్వా లని.. పలు ముఖ్యమైన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్గ్రేడ్ చేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన జాబితాను కేంద్రమంత్రికి అంద జేశారు. ఆర్ఆర్ఆర్ నిర్మించే మార్గంలో చౌటుప్పల్–భువనగిరి–తుప్రాన్– సంగారెడ్డి–కంది పరిధిలో యుటిలిటీస్ (విద్యుత్ స్తంభాలు, లైన్లు, భవనాలు, ఇతర మౌలిక సదుపాయాల) తొలగింపు వ్యయం విషయంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనపై ఈ భేటీలో చర్చించారు. యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని పదినెలల క్రితం ఎన్హెచ్ఏఐ అధికా రులు పేర్కొన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించకపోవడంతో ప్రతిష్టంభన నెలకొంది. కాంగ్రెస్ సర్కారు వచ్చాక యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్రం భరించేందుకు సిద్ధమంటూ ఎన్హెచ్ఏఐకు లేఖ పంపింది.



# రాజ్యసభకు ఆ ముగ్గురూ ఏకగ్రీవం

**రేణుకా చౌదరి, అనిల్ యాదవ్, వద్దిరాజు ఎన్నిక**

**కాంగ్రెస్ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఒక్కరు**

**అధికారి నుంచి ధ్రువీకరణ పత్రాలు తీసుకున్న అనిల్, వద్దిరాజు**

**నేడు తీసుకుంటానని సమాచారమిచ్చిన రేణుకాచౌదరి**

2లో



# మేడారం జాతర... గద్దెపై కొలువుదీరిన జంపన్న

వార్త మిర్రర్ :తెలంగాణలో జరిగే చారిత్రాత్మక క్రతువు మేడారం మహా జాతర రేపు ప్రారంభం కానుంది. ఈ సమ్మక్క-సారలమ్మ జాతర ఈ ఏడాది ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. కాగా, ఆచారం ప్రకారం సమ్మక్క తనయుడు జంపన్న గద్దెపైకి చేరుకున్నాడు. కన్నెపల్లిలో కొలువైన జంపన్నను సంప్రదాయబద్ధంగా సంపెంగ వాగు ఒడ్డున ఉన్న గద్దెపైకి తీసుకువచ్చారు. కర్ర, డాలును జంపన్నకు ప్రతిరూపంగా కొలుస్తారు. మూడ్రోజుల పాటు భక్తుల పూజలు అందుకోనున్న జంపన్నను తిరిగి శనివారం నాడు కన్నెపల్లి తీసుకురానున్నారు. తెలంగాణ నుంచే కాకుండా, ఏపీ, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఝార?ండ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల నుంచి కూడా ఈ జాతరకు భారీగా భక్తులు వస్తారు. ఈసారి మేడారం జాతరకు కోటి మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు భారీ ఏర్పాట్లు చేశారు. 2014లో అప్పటి తెలంగాణ ప్రభుత్వం మేడారం జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించింది.



2లో

# వైఎస్సార్సీపీ ఖాతాలో మరో 3 ఎంపీ స్థానాలు

# జగన్ కాలకేయ సైన్యం మీడియా లక్ష్యంగా దాడులు చేస్తోంది: నారా లోకేశ్



కర్నూలు ఈనాడు కార్యాలయంపై దాడి జరగడం తెలిసిందే. దీనిపై, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. సైకో జగన్ కాలకేయ సైన్యం మీడియా లక్ష్యంగా దాడులు చేస్తోందని అన్నారు. అనంతపురం జిల్లాలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ ను అంతం చేసేందుకు యత్నించారని మండిపడ్డారు. ఇవాళ కర్నూలు ఈనాడు కార్యాలయం పైకి ఎమ్మెల్యే కాటసాని రౌడీమూకల్ని వదిలారని ఆరోపించారు. ఈనాడు పత్రికా కార్యాలయంపై వైసీపీ దాడులు అటవిక పాలనకు పరాకాష్ఠ అని విమర్శించారు. మీడియాపై సైకో జగన్ ఫ్యాక్షన్ దాడులను ఖండిస్తున్నానని తెలిపారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కూడా కర్నూలు ఈనాడు కార్యాలయంపై దాడిని ఖండించారు. వైసీపీ పాలనలో పత్రికా స్వేచ్ఛకు సమాధి కట్టారని తీవ్రస్థాయిలో స్పందించారు. విలేకరులపై, మీడియా సంస్థలపై దాడులు చేసే నీచ సంస్కృతిని జగన్ అనుసరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడులు, దౌర్జన్యాలతో వేధిస్తున్నారని తెలిపారు. పత్రికా కార్యాలయంపైనే దాడి జరిగితే సామాన్యులకు ఏం రక్షణ ఉంటుందని అన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలి

**ఇళ్ల స్థలాలు ఇచ్చి,**

**25 వేల రూపాయల గౌరవ వేతనం అందించాలి**

**మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి**





సరూర్ నగర్, వార్త మిర్రర్ : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మహేశ్వరం నియోజకవర్గంలోని నాగారం గ్రామంలో పుట్టి.. సరూర్ నగర్ పట్టణంలో చదువుకున్నటువంటి సిరిపురం యాదయ్య 14వ వర్ధంతి సందర్భంగా సరూర్ నగర్ పట్టణంలో తరంగా ఫౌండేషన్ చైర్మన్ సిలువేరు వెంకట్ గౌడ్, సెక్రటరీ వేణుగోపాల్ నేత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి.. ఎల్బీనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ముద్దగొని రామ్మోహన్ గౌడ్ మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న గౌడ్, తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బేర బాలకిషన్(బాలన్న ), టీజేఎస్ నాయకులు పల్లె వినయ్ కుమార్, రంగారెడ్డి బీసీ సంఘం నాయకురాలు ఉపేంద్ర యాదవ్, కాంగ్రెస్ నాయకులు నల్లంకి ధనరాజ్ గౌడ్, బిజెపి నాయకులు ఆరుట్ల సురేష్, సరూర్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సిద్ధూ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ గంటి కిరణ్ రాజ్, బింగరబోయిన సురేష్ ముదిరాజ్ లు పాల్గొని సరూర్ నగర్ హుడా కాంప్లెక్స్ లోని సిరిపురం యాదయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జ్ ముద్దగోని రామ్మోహన్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ జెనరల్ సెక్రెటరీ బేర బాలకిషన్(బాలన్న ) మా ట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తమ విలువైన ప్రాణాలను ఫణంగా పెట్టి వీరోచితంగా పోరాడిన తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులు అధిక శాతం పేదవారేనని, ఉద్యమకారులకు కనీసం నిల్వ నీడ లేదన్నారు. సొంత ఇల్లు కూడా లేని ఉద్యమకారులను గుర్తించి స్వాతంత్ర సమరయోధులుగా గౌరవించి నెలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఉద్యమకారుల కోసం ప్రతి ఒక్కరికి 250 గజాల ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. తెలంగాణ సమరయోధులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన కాలనీకి సిరిపురం యాదయ్య కాలనీగా నామకరణం చేయాలన్నారు. తెలంగాణ మలిదశలో ఉద్యమం చేసిన తెలంగాణ ఉద్య కారుల సమస్యలపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఉద్యమకారులకు న్యాయం చేయడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వందలాది మంది తెలంగాణ ఉద్యమకారులు వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొని సిరిపురం యాదవ్ కు ఘనంగా జోహార్లు అర్పించారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని వాణిజ్య విభాగం యూజి (బీకాం) వార్షిక డిపార్ట్మెంటల్ కాన్ఫరెన్స్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 20... యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్, హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో నిర్వహించింది. ఉస్మానియా యూనివర్శిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డి.రవీందర్ కామర్స్ విద్యలో అభివృద్ధి చెందుతున్న పోకడలు మరియు బి.కాం కోర్సుల ప్రాముఖ్యతపై కీలకోపన్యాసం చేశారు. అకడమిక్ ఆడిట్ డైరెక్టరేట్ ప్రొఫెసర్ బి. శ్రీనగేష్ గౌరవ అతిథిగా హాజరై, వాణిజ్య విద్య యొక్క ప్రస్తుత అవసరాలు మరియు ప్రాముఖ్యత గురించి చర్చించారు. యూజీ వార్షిక డిపార్ట్మెంటల్ కాన్ఫరెన్స్ సంప్రదాయాలు, అభ్యాసాలను ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని వాణిజ్య విభాగం అధిపతి సీనియర్ ప్రొఫెసర్ డి. చెన్నప్ప ఎత్తిచూపారు మరియు పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులను సన్మానించడంతో పాటు ఉన్నత విద్యకు విభాగం యొక్క సహకారాన్ని గుర్తించారు. కామర్స్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ ఎం. గంగాధర్ మాట్లాడుతూ కొత్త కోర్సుల ప్రవేశం, ఉన్నత విద్యారంగంలో అభివృద్ధి చెందుతున్న తీరు గురించి వివరించారు. బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ కామర్స్ ఛైర్మన్ ప్రొఫెసర్ కె. కృష్ణ చైతన్య, బికాం పాఠ్యాంశాల మార్పులపై అంతర్దృష్టులను పంచుకున్నారు. మరియు పాఠ్యాంశాల అభివృద్ధి కోసం కళాశాల ఉపాధ్యాయులు మరియు యాజమాన్యం నుండి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు సీనియర్ ప్రొఫెసర్ వి. అప్పారావు, బి.కాం ఫలితాల్లో ట్రెండ్లు మరియు వార్షిక డిపార్ట్మెంటల్ కాన్ఫరెన్స్లను నిర్వహించే డిపార్ట్మెంట్ సంప్రదాయంపై చర్చించారు. యు సి సి, మరియు బి ఎం ఓ యు సీనియర్ ప్రొఫెసర్ డి. శ్రీరాములు, వాణిజ్యం మరియు నిర్వహణ విభాగం యొక్క బలాలు మరియు విశ్వవిద్యాలయ విద్యా కార్యకలాపాలలో వారి పాత్రను హైలైట్ చేశారు. కాన్ఫరెన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్, 2021, 2022 మరియు 2023 విద్యా సంవత్సరాలకు సంబంధించిన బీకాం కోర్సు ఫలితాల విశ్లేషణతో పాటు, ఏం కామ్ కోర్సులో ప్రవేశాల సంభావ్యతపై చర్చలను అందించారు. సెమినార్లో వైస్ ప్రిన్సిపల్ యుసిసి అండ్ బిఎం ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి,



ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్, ప్రొఫెసర్ కవితాదేవి, ప్రొఫెసర్ సివి. రంజని, డాక్టర్ జి. శ్రీనివాస్, వాణిజ్య విభాగం అధ్యాపకులు. అనుబంధ కళాశాల ప్రిన్సిపాల్స్ మరియు ఫ్యాకల్టీ సభ్యులు ఇంటరాక్టివ్ సెషన్లలో పాల్గొన్నారు, టాక్సేషన్ మరియు రీసెర్చ్ మెథడాలజీ సబ్జెక్టుల సమకాలీకరణ, ప్రశ్న పత్రాల లాజిస్టిక్స్ మరియు మూల్యాంకన వ్యవస్థలను మెరుగుపరచడం వంటి సమస్యలను పరిష్కరించారు. సదస్సు ముగింపు సందర్భంగా కాన్ఫరెన్స్ కో-కన్వీనర్ డాక్టర్ కె. శ్రీనివాస్ లాంఛనంగా ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ స్టార్టప్‌కు జపాన్ దన్ను

## రూ.1,336 కోట్ల ఓడీఏ రుణం

**తెలంగాణలో స్టార్టప్‌లు, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాం. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాంతంలో సామాజిక, ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తాం. తద్వారా తెలంగాణ ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతాం. నిజానికి ప్రపంచంలోనే ఓడీఏ రుణం ద్వారా స్టార్టప్‌లకు జికా మద్దతివ్వడం ఇదే తొలిసారి. స్టార్టప్‌లకు చేయూతనివ్వడంలో భారత్-జపాన్ మధ్య సహకారానికీ ఇది దోహదం చేయగలదు.**

**-సైటో మిట్సునోరి, జైకా ఇండియా ఆఫీస్ ప్రధాన ప్రతినిధి**

హైదరాబాద్, ఫిబ్రవరి 20: దేశంలో ఆయా రంగాల్లోని పలు ప్రాజెక్టులకు రుణ సదుపాయాన్ని అందించేందుకు జపాన్ అంతర్జాతీయ సహకార ఏజెన్సీ (జైకా) ముందుకొచ్చింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో స్టార్టప్‌లు, నూతన ఆవిష్కరణల ప్రోత్సాహానికి మరింత దన్ను లభించింది. ఆ దేశ అధికారిక అభివృద్ధి సహాయ (ఓడీఏ) రుణాన్ని జైకా పొడిగించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మంగళవారం ఓ కీలక భాగస్వామ్య రుణ ఒప్పందాన్ని జైకా చేసుకున్నది. దీని ప్రకారం రాష్ట్రంలో మెరుగైన స్టార్టప్ ఎకోసిస్టమ్, నూతన ఆవిష్కరణలు, ఉద్యోగ కల్పన, ఆర్థికాభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడంలో తెలంగాణ ప్రభుత్వ సాధికారత కోసం దాదాపు రూ. 1,336 కోట్ల రుణం అందుతున్నది.

### మహిళలకు చేయూత

నగరాలు, పట్టణాల్లోని ఔత్సాహికుల కోసమేగాక గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు, వ్యాపార ఆశావహులకు అండగా ఓ కార్యక్రమాన్ని వ్యూహాత్మకంగా రూపొందించారు. ఇందులో భాగంగానే ఈ ఓడీఏ రుణ సదుపాయం జికా నుంచి వస్తున్నది. పురుషులతో సమానంగా స్త్రీలకూ అవకాశాలు, ఆర్థిక చేయూత అందాలని కోరుకుంటున్నది. కాగా, ఈ రుణ ఒప్పందంపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి వికాస్ శీల్, జికి ఇండియా ప్రధాన ప్రతినిధి సైటో మిట్సునోరి సంతకాలు చేశారు.



### మొత్తం రూ.13వేల కోట్లు

దేశంలో రహదారుల అభివృద్ధి, వాతావరణ మార్పులపై ప్రతిస్పందన, ఉద్యోనవనాలు తదితర రంగాల్లోగల 9 ప్రాజెక్టులకు దాదాపు రూ.13,000 కోట్ల (232.21 బిలియన్ యెన్‌లు) ఓడీఏ రుణాన్ని ఇచ్చేందుకు జికా అంగీకరించింది. ఇందులో ఈశాన్య భారతంలోని మౌలిక రంగ ప్రాజెక్టులకూ రుణ సాయం అందనున్నది.





## టీజీవో కేంద్ర అధ్యక్షుడిగా ఏలూరు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఏ. సత్యనారాయణ

హైదరాబాద్, వార్త మిర్రర్ ఎల్బీనగర్ పల్లవి గార్డెన్ లో తెలంగాణ అధికారుల సంఘం టీజీవో కేంద్ర సంఘానికి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఏలూరి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శిగా ఏ. సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరికీ టీజీవో హైదరాబాద్ జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గానికి హైదరాబాద్ జిల్లా టీజీవో నాయకులు ఏమే ఖాదర్, డాక్టర్ హరికృష్ణ, శ్రినేష్ కుమార్, రవీంద్ర కుమార్, స్వరూప రాణి, ఏంజులా రెడ్డి, పూనం కుమార్, నాగేశ్వరరావు, డాక్టర్ సురేందర్, నరేష్, చిత్తరంజన్ రెడ్డి, డాక్టర్ సునీత జోషి, రెడ్డప్ప తదితరులు అభినందనలను తెలియజేశారు .

## దొరొచ్చిన, రెడ్డి వచ్చిన, ఎస్సీకి దక్కని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి..



ఎస్సీకి కేటాయించకుండా బీసీకి కేటాయిస్తే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళిత సంఘాల అందరినీ కూడగట్టి పెద్ద ఎత్తున పోరాటం చేయవలసి వస్తుందని. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ జాతీయ రహదారి 65 పై ఉండడంతో నిత్యం రద్దీగా పంటల ఎగుమతులు దిగుమతులు అవుతుంటాయి.సుమారు 7 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మార్కెట్ యార్డ్ కు ఒక సంవత్సర కాలం నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్ మరియు పాలకవర్గం లేకుండా ఖాళీగా ఉంది.సుమారు 42 గ్రామాల రైతులు వచ్చి ధాన్యాన్ని అమ్ముకునే వ్యవసాయ మార్కెట్ కు పాలకవర్గాన్ని నియమించకపోవడంతో విచారన వ్యక్తం చేస్తున్న రైతులు,మండల ప్రజలు దళిత నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జనవరి ఒకటో తేదీన 2023 న చైర్మన్ మరియు పాలకవర్గం గడువు ముగియడంతో తర్వాత చైర్మన్ పదవి SC రిజర్వేషన్ రావడంతో చైర్మన్ ను నియమించకుండా కాలయాపన చేశారని విమర్శలు చేస్తున్న దళిత సంఘాల నాయకులు ఇప్పటికైనా ప్రజల ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడంతో అదే ఎస్సీ రిజర్వేషన్ తో దళితున్ని మార్కెట్ చైర్మన్ చేయాలని డిమాండ్ చేస్తున్న దళిత నాయకులు.అలాగే ఒక పాలకవర్గానికి రెండు సంవత్సరాల కాలపరమితి ఉండడంతో ఎలాగో ఒక సంవత్సరం కాలయాపన చేశారు. కావున రెండు పర్యాయాలు ఎస్సి మహిళ, ఎస్సి జనరల్ కి రిజర్వేషన్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్న దళిత నాయకులు. సుమారు 55 లక్షల వ్యయంతో 12 వ్యవసాయ మార్కెట్ మడిగలను కట్టి టెండర్ వేయకుండా నిరుపయోగంగా ఉంచాలని దీనిద్వారా మార్కెట్ కమిటీకి వచ్చే ఆదాయం రాకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు..




## వేసవి కాలంలో మంచి నీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**మంచి నీటి సమస్య**

**తలెత్తకుండా ఉండేందుకు రూ కోటి మంజూరు**

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 : వేసవి కాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఎల్ఎండి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మంచినీటి సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గంలో వేసవి కాలంలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇప్పటి నుండే చర్యలుచేపట్టాలన్నారు.ముఖ్యంగా సమస్యాత్మక మైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.మిషన్ భగీరథ పథకం కింద అన్ని గ్రామాలకు మంచినీటి సరఫరా జరిగేందుకు,నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి కోటి రూపాయలు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ ఆదేశించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ (ఇంట్రా ) కార్యనిర్వాహక ఇంజనీర్ అంజన్ రావు,ఉప ఇంజనీర్ సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్ నగర్ జిల్లా కమిటీ సమావేశం

## తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

## రజక కులవృత్తిదారుల సమస్యలపై చర్చించిన కేతూరి శివన్న

## కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపిన జలనీల నాగన్న

మహబూబ్ నగర్, వార్త మిర్రర్ : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి %ద% రజక యువజన క్రాంతి సంఘం జిల్లా అధ్యక్షులు సిహెచ్. రాజు ,పట్టణ అధ్యక్షులు సిహెచ్. నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా, పట్టణ కమిటీ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న ,అధ్యక్షులు జలనీల నాగన్న ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో గాని పట్టణ కేంద్రాలలో గాని ఉతకడానికి తగిన సదుపాయాలు లేక ఎన్నో ఇబ్బందుల పాలైతున్నామని ,చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేక వలసలు పోతున్నారని ,45 సం.లు నిండిన కులవృత్తిదారులకు పెన్షన్ సదుపాయంతోపాటు ఆరోగ్య భీమా కల్పించాలని, కులవృత్తి చేసే వారు ప్రమాదవశాత్తు చనిపోతే జీవితభీమ కింద 10 లక్షలు ఇవ్వాలని ,ప్రతి గ్రామంలో ధోబీఘాట్లకు భూమిని కేటాయించి ధోబీఘాట్లు నిర్మించి ఇవ్వాలని ,102 జీవోను తక్షణమే అమలు చేయాలని,మండల కేంద్రాల్లో పోటీ పరీక్షలకు చదువుకునే రజక విద్యార్థులకు హాస్టల్ లు నిర్మించాలని,సబ్సిడీ కింద లోన్లు ఇచ్చి వృత్తిచేసుకునే వారిని ప్రోత్సహించాలని , ఇండ్లు లేని నిరుపేద రజక కుటుంబాలకు డబుల్ బెడ్రూమ్ లు అందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు జిల్లా కమిటీ సమావేశానికి పట్టణ ప్రధాన కార్యదర్శి మైబూ,సభ్యులు సిహెచ్. గోపాల్,సిహెచ్. నర్సిములు, సిహెచ్. రమేష్ తదితరులు పాల్గొన్నారు



# కోరుట్ల మున్సిపల్ నూతన కమీషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన పేట భాస్కర్

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 20. కోరుట్ల మున్సిపల్ నూతన కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన బట్టు తిరుపతిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ తెలిపారు.మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ తో కలిసి పలు అంశాలపై చర్చించారు.పట్టణంలో పలు విభాగాలలో పని చేసిన అనుభవాలతో పట్టణాన్ని శుభ్రంగా తీర్చిదిద్ది అక్రమ నిర్మాణాలపై కొరడా దులిపించాలని రాష్ట్రంలోనే కోరట్లను ప్రప్రథమ స్థానంలో నిలుపాలని కోరినట్లు పేట భాస్కర్ తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మణ్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శనిగారపు రాజేష్, ఉపాధ్యక్షుడు శనిగారపు నరేష్, ప్రధాన కార్యదర్శి మోర్తాడ్ రాజశేఖర్, కోశాధికారి చిట్యాల ప్రభాకర్, నాయకులు చిట్యాల లచ్చయ్య,తాళ్లపల్లి రాజ్ ,తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నగర్ లో పోచమ్మ, రేణుక ఎల్లమ్మ, వినాయక, శివాలయాల నిర్మాణం: కౌన్సిలర్ బిసోళ్ళ సంధ్యారాణి అశోక్ కుమార్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 20: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ నగర్ కాలనీలో నూతనంగా పోచమ్మ, రేణుక ఎల్లమ్మ, వినాయక, శివాలయాలను నిర్మిస్తున్నట్టు మాజీ జెడ్పిటిసి, రెండవ వార్డు కౌన్సిలర్ బిసోల్ల సంధ్యారాణి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయాలను నిర్మించడానికి స్లాబ్ వేశామని ఆలయ స్థలదాత, నిర్మించు వారు, సంధ్యారాణి అశోక్ కుమార్ అన్నారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ తన గణేష్ నగర్ వార్డును ప్రజలు ఆకాంక్షించిన రీతిలో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సొంత నిధులతో ఆలయాలను నిర్మిస్తున్నట్టు కౌన్సిలర్ తెలియజేశారు. కార్యక్రమంలో నటరాజ్, నరేష్, పూర్ణ, శ్రీను, కిషోర్, శివ, మధు, లక్ష్మణ్, ఎల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన శంకర్‌పల్లి మహిళా కాంగ్రెస్ నాయకులు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 20: ( వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ళ పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం మొయినాబాద్ మండల పరిధి హిమాయత్ నగర్ చౌరస్తాలో గల జెపిఎల్ గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. శంకర్‌పల్లి మండల, మున్సిపల్ కు చెందిన కాంగ్రెస్ మహిళ నాయకులు జిల్లా మహిళ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళలంతా కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. మంత్రిని కలిసిన వారిలో మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి, రమ్య, ప్రత్యూష రెడ్డి ఉన్నారు.



# వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి ని కలిసిన శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 20: (వార్త మిర్రర్ న్యూస్): వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత రెడ్డిని, మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి లను నగరంలోని వారి నివాసంలో మంగళవారం శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీ మాట్లాడుతూ పట్టణ, మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ బలం రోజురోజుకు పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర పిసిసి జనరల్ సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఇజాస్, పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్, నాయకులు పెంటారెడ్డి, నసీరుద్దీన్, కృష్ణారెడ్డి, శ్రీశైలం, ప్రశాంత్, శ్రీకాంత్, అస్లాం ఉన్నారు.



# ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ని సన్మానించిన జ్యోతి బీమ్ భరత్ దంపతులు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 20: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో గల జేపిఎల్ గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి దంపతులు మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో ఘనంగా సన్మానించారు.



# పూర్ణ గిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వానం

## ఆహ్వాన పత్రాన్ని అందజేసిన ఆలయ కమిటీ చైర్మన్ అధికం లక్ష్మీనారాయణ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సుమంత్ పల్లి పూర్ణ గిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ కు అందజేసిన ఆలయ కమిటీ చైర్మన్ అధికం లక్ష్మీనారాయణ గౌడ్ దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానం అందజేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు



# గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశం లో పాల్గొన్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

## రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి కి

## రూ.1100 కోట్లను కేటాయించడం అర్హనీయం డిప్యూటీ మేయర్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 20... హైదరాబాద్ మహానగర పాలక సంస్థ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతు జిహెచ్ఎంసి చరిత్రలోనే తొలిసారిగా రూ. 11 వందల కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు.బల్దియాకు నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని పేర్కొన్నారు.హైదరాబాద్ మహానగరాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని కూడా ఒక్కొక్కటిగా అమలు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి కూడా హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది.. దీన్ని భవిష్యత్తులో ఇదేవిధంగా కొనసాగించాలని కోరుతున్నాను.అభివృద్ధి విషయంలో రాజీ పడని విధంగా సిటీలో సరికొత్త కార్యక్రమాలకు నాంది పలకాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరుతూన్నానాని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, ఎమ్మెల్సీ లు ఎంఎస్ ప్రభాకర్, సురభి వాణిదేవి, బల్మూరి వెంకట్, మహమ్మద్ మిరాజ్ బేగ్, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫేకర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మాజీద్ హుస్సేన్, కార్పొరేటర్లు, జోనల్ కమిషనర్లు, ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ భీమా చెక్కును పంపిణీ చేసిన : బడే నాగజ్యోతి

మంగపేట, ఫిబ్రవరి 20, వార్త మిర్రర్

ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో మంగపేట మండలం బ్రాహ్మణపల్లి ( పేరకలకుంట) గ్రామానికి చెందిన కోక్కరే నర్సింహరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాగా వారికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా 2 లక్షల రూపాయల మంజూరు కాగా ఆ మంజూరైనా 2 లక్షల చెక్కును ఈరోజు వారి భార్య కొక్కర సీతమ్మ కి అందజేసిన జడ్పీ చైర్ పర్సన్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎట్టి జగదీష్, బ్రాహ్మణపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు పాండ శ్రీనివాస్, బిక్షపతి చంద్రమౌళి, రమేష్, పిఎసిఎస్ చైర్మన్ రాములు, సురేష్, సంతోష్, అంకుష్, తదితరులు పాలుగోన్నారు.





# పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

## జిల్లా నుండి 75 మంది SCTPC

## లను ప్రాథమిక శిక్షణ కొరకు ట్రైనింగ్ సెంటర్లకు తరలింపులి

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి, 20 వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్ అభ్యర్థుల భర్తీ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన అన్ని పరీక్షలలో ఉత్తీర్ణులై జిల్లా నుండి ఎంపికైన 75 మంది అభ్యర్థులను ఈరోజు 09 నెలల ప్రాథమిక శిక్షణ నిమిత్తం ట్రైనింగ్ సెంటర్లకు పంపడమైనదని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఇందులో సివిల్ కానిస్టేబుల్ పురుషులు 27 మందిని సైబరాబాద్ (%జుజ%) ట్రైనింగ్ సెంటర్ నకు,సివిల్ మహిళలు 18 మందిని %ఖజ% వరంగల్ నకు,అర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్స్ పురుషులు 22 మందిని మొదటి బెటాలియన్,యూసుఫ్ గూడ నందు మరియు ఏఆర్ మహిళలు 08 మందిని,%ఋూూ% ట్రైనింగ్ సెంటర్లకు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఈ రోజు వీరిని జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నుండి ప్రత్యేక వాహనాలలో ఆయా ట్రైనింగ్ సెంటర్లకు శిక్షణ కొరకు పంపడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేయటానికి అర్హత సాధించిన అభ్యర్థులు అందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రత్యక్షంగా ప్రజలకు సేవలు అందించడంలో పోలీసుల పాత్ర చాలా కీలకమని అన్నారు.పోలీస్ శాఖలో పనిచేయాల్సిన ప్రతి ఒక్కరూ శారీరకంగా దృఢంగా ఉండాలని అందుకోసమే ప్రతి ఒక్కరికీ ముందుగా క్రమశిక్షణతో కూడిన శిక్షణను అందించడం జరుగుతుందని అన్నారు.శారీరకంగా దృడంగా తయారయ్యేందుకు మరియు ఇతర శిక్షణా తరగతులలో అందరూ మంచి ప్రావీణ్యాన్ని సాధించి విజయవంతంగా తమ శిక్షణను పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు.ఇందులో భాగంగానే శిక్షణ నిమిత్తం ఆయా ట్రైనింగ్ సెంటర్లకు వెళ్లే జిల్లా అభ్యర్థులందరూ ఉత్సాహంగా,మంచి ప్రతిభతో, క్రమశిక్షణతో శిక్షణను పూర్తి చేసుకొని మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు,అడ్మిన్ ఆర్ఐ రవి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శక్తి కేంద్ర ఇన్చార్జి సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో

## గొల్లగూడెం బూత్ కమిటీ

## అధ్యక్షుడిగా గోధుమ గడ్డ జంగారెడ్డి ఎన్నిక

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఅల్లం దేవి చెరువు గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెం 88వ బూత్ లో భారతీయ జనతా పార్టీ సమావేశానికి .ముఖ్యఅతిథిగా బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి సుర్వి రాజు గౌడ్.ఆధ్వర్యంలో గొల్లగూడెం భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడిగా గోధుమగడ్డ జంగారెడ్డి ,,ప్రధాన కార్యదర్శిగా గోధుమగడ్డ నరేందర్ రెడ్డి ,సామ వెంకట్ రెడ్డి ఉపాధ్యక్షులుగా పార్టీ రాణి, ,రుక్మారెడ్డి కార్యదర్శిగా గోధుమగడ్డ భూమారెడ్డి ,లను నూతన కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఒకరోజు గొల్లగూడెం గ్రామ బిజెపి సీనియర్ నాయకులు గోధుమ గడ్డ మోహన్ మల్లారెడ్డి సమ రఘుమా రెడ్డి గోధుమ గడ్డ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ సభ్యుడిగా అవకాశం ఇస్తే అభివృద్ధి చేయడానికి నేను రెడీ

## -డాక్టర్ శంకర్ నాయక్

## -బిటిపిఎస్ కెసిఆర్ కు రెండో కాళేశ్వరం

## -10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యం



మహబూబాబాద్ పినపాక, ఫిబ్రవరి, 20, వార్త మిర్రర్ భద్రాచలం రామాలయ అభివృద్ధికి సహకరించని బిజెపి ప్రభుత్వం బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలను తన్ని తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆకాశమిస్తే అభివృద్ధి చేయడానికి నేను రెడీ అంటూ డాక్టర్ శంకర్ నాయక్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అధ్యక్షులు గోడిశాల రామనాథం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోడిశాల రామనాథం మాట్లాడుతూ 2024 లో బీఆర్ఎస్ ప్రభుత్వం అంతమవుతుందని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ఉద్దేశంగా పార్లమెంటు ఎన్నికల్లో యువకుడు, వైద్యుడు శంకర్ నాయక్ కు అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తారని తెలిపారు. భవిష్యత్తులో బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వం కలిసి పనిచేసిన డాక్టర్ శంకర్ నాయకులు గెలిపించే అవకాశం లేదని అన్నారు. డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఉద్యమకారుడిగా, వైద్యుడిగా సుపరిచితుడునని, ఇతర దేశాలలో వైద్యుడిగా సర్జరీలు చేశానని, ఎన్నో ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించానని తెలిపారు. ఉద్యమకారుడిగా వైద్యుడిగా ప్రజాసేవకు తన జీవితం అంకితం చేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడిగా అవకాశం ఇస్తే అభివృద్ధి చేయడానికి నేను రెడీగా ఉన్నానని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన వారిలో నేనే ఉన్నానని పినపాక మండలంలో బిటిపిఎస్ నిర్మాణం జరిగితే ఎన్నో అనార్థాలు జరుగుతాయని మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ కు తెలిపానని అన్నారు. సీఎం చేశారు 10 సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని తెలిపారు. 1080 మెగావాట్లతో ప్రారంభమైన బి టి పి ఎస్ తింటున్న బొగ్గు ఎక్కువ అని, విద్యుత్ ఉత్పత్తి మాత్రం తక్కువ అని తెలిపారు. బి టి పి ఎస్ నిర్మాణం వలన చుట్టుపక్కల ప్రాంతాల వాతావరణంలో కాలుష్యం పెరిగి, వేడెక్కుతుందని దీనివలన ఎన్నో అనర్థాలు జరుగుతాయన్నారు. పోలవరం నిర్మాణం జరిగితే బీటీపీఎస్ మునగటం ఖాయమన్నారు. బి టి పి ఎస్ నిర్మాణం రెండో కాలేశ్వరం లాంటిదని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డబ్బు కోసం ఎంతకైనా దిగజారుతాడని తెలిపారు. భవిష్యత్తు రాజకీయాలలో బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు ఉంటే తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందన్నారు. బిజెపి తోక పట్టుకొని నడవడానికి బీఆర్ఎస్ ముందుంటుందని, తెలంగాణ సెంటిమెంటును ఉపయోగించి ఉద్యమకారులను రెచ్చగొడుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పినపాక నియోజకవర్గం ప్రజల మీద ప్రేమ లేదని బి టి పి ఎస్, సింగరేణి, ఐటిసి సంస్థలలో యువతకు ఉద్యోగాలు కల్పించలేదని ఆరోపించారు. ప్రజలు ఆలోచించి బిజెపి, టిఆర్ఎస్ పార్టీలను తన్ని తరిమేయాలన్నారు.నాకు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడిగా అవకాశం ఇస్తే భద్రాచలం రాముల వారి గుడిని అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఉత్తర భారత దేశంలోనే రామాలయాన్ని అభివృద్ధి పరిస్తే, తాను భద్రాచలం రామాలయ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పినపాక మండలంలోని పలు కుటుంబాలను ఆయన సందర్శించారు. పినపాక నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరూ తనకు మద్దతు తెలపాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుడిశాల రామనాథం, సత్యనారాయణ, జాడి రాంబాబు, స్వాతంత్ర రెడ్డి, భూపాలపట్నం సర్పంచ్ కొరసా కృష్ణంరాజు, పినపాక సర్పంచ్ నాగేశ్వరరావు, మొదలైన వారు పాల్గొన్నారు.

## మాదిగల జోడ యాత్రను జయప్రదం చేయండి సిద్దెల తిరుమలరావు మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి



మణుగూరు, ఫిబ్రవరి 20, వార్త మిర్రర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో ఈరోజు మంగళవారం జరిగిన సమావేశంలో సిద్దెల తిరుమలరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పెడమర్తి రవి నాయకత్వంలో ఈ నెల 21న ప్రారంభం కానున్న మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనకై మాదిగల పంతం బి.జే.పి.అంతం యస్.సి.ల వర్గీకరణకు బి.జే.పి.ప్రభుత్వం చట్ట బద్ధత కల్పించాలి రాష్ట్ర వ్యాప్తంగా జరుగు మొదటి విడత మాదిగల జోడో యాత్రకు అధి కసంఖ్యలో కార్యకర్తలు పాలుగొని విజయ వంతం చేయాలని కోరినారు "మాదిగల పంతం - బి.జే.పి.అంతం" నినాదంతో ఈ నెల 21నుంచి హైదరాబాద్,అమీర్ పేట్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న తొలి విడత జోడో యాత్రకు మాదిగలు,మేధావులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు.యస్.సి.ల వర్గీకరణ విషయంలో తీర్పును, రిజర్వ్ ఉంచిన సుప్రీంకోర్టు, తీర్పును వెంటనే వెలువరించాలని, నిరుద్యోగులైన మాదిగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ లలో అన్యాయం జరగకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.యస్.సి. వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించకుంటే,ఈ పార్లమెంట్ ఎన్నికలలో బిజేపిని బొంద పెడతామని బి.జే.పి.కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాదిగ జేఏసి నాయకులు వేణు శ్రీను సతీష్ బాబురావు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## 36 ఏళ్ల తర్వాత కలిసిన టెన్త్ క్లాస్ పూర్వపు విద్యార్థులు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 20: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 సంవత్సరము 10వ తరగతి పూర్వపు విద్యార్థుల కలయిక పట్టణ పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో గల సిటిజన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరి కొరకు గత అనుభవాలు గుర్తు చేసుకున్నారు. అనంతరం సిటిజన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ ఓనర్ పూర్వ విద్యార్థి ఇంతియాజ్ తన తోటి విద్యార్థులకు క్యాలెండర్ అందించారు.

## బీసీ కులగణన చారిత్రాత్మక నిర్ణయం

## బీసీ సంఘం మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చెర్క సత్తమ్మ



సంస్థాన్ నారాయణపూర్.( వార్త మిర్రర్:) ఫిబ్రవరి 20బీసీ కులగణన కోసం బీసీలు ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల సహకారం అయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణను చేపడతామని అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని బీసీ సంఘం మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చెర్క సత్తమ్మ హర్షం వ్యక్తం చేశారు. బీసీ కులగణన చేయాలని గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు చేశామని, మా సంఘ ఉద్యమాల ఫలితమే, ప్రభుత్వం ఇట్టి నిర్ణయాన్ని అసెంబ్లీలో తీర్మానించినందుకు హర్షం వ్యక్తం చేశారు. బీసీల కులగణన ద్వారా జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారంలో బీసీల వాటా పెరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.



## బీఆర్ఎస్ కార్మిక విభాగం

## సీనియర్ నాయకులు హన్మంత్ రెడ్డి అకాల మరణం

## నివాళులర్పించిన నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి. కార్మిక విభాగం అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 20.. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్మిక విభాగ%శీ% నాయకులు హన్మంత్ రెడ్డి మంగళవారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి తార్నాక విజయపురి కాలనీ లోని హనుమంత్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ ఎన్నిక

## -అధ్యక్షునిగా కొంతం భాస్కర్ రెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 20చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీని మంగళవారం దేవాలయ ఆవరణలో ఎన్ను కున్నారు. దేవాలయ కమిటీ నూతన అధ్యక్షు నిగా కొంతం భాస్కర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గునుగంటి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా చెన్నోజు రాఘవేంద్ర చారి, జంగం నవీన్, పిసాటి దామోదర్ రెడ్డి, బద్రి రామలింగం, కోశాధికారిగా కొంతం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులుగా జక్కలి శ్రీశైలం, ఊదరి శ్రీనివాస్, జువ్వి నరసింహ, పగిళ్ల కిరణ్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా బొనకుర్తి శ్రీనివాస్, కొంతం రామకృష్ణారెడ్డి, వల్లబోతు నారాయణ, ఐతగోని లింగస్వామి, గౌరవ అధ్యక్షులుగా కొంతం బుచ్చిరెడ్డి, కొంతం కృష్ణారెడ్డి, పక్కీరు శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పగిళ్ల శశిరేఖ, వల్లబోతు యాదయ్య, ఊదరి శంకర్, ఊదరి రవి, డాకోజు సతీష్, సురకంటి సునీల్, అంబాల రాములు, జక్కలి మహేందర్, ఐతరాజు రవీందర్, కొంతం వెంకట్ రెడ్డిలు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు కొంతం భాస్కర్ రెడ్డిని పలువురు గ్రామస్తులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బత్తుల శ్రీహరి, వల్లబోతు నారాయణ, రాచకొండ భార్గవ్, ఐతరాజు సతీష్, కొంతం సత్తిరెడ్డి, రాచకొండ గోపాల్, ఊదరి పెంటయ్య, ఊదరి నరసింహ, ఐతరాజు శ్రీకాంత్, జంగం సందీప్ తదితరులు పాల్గొన్నారు..



## ధైర్యానికి,ధీరత్వానికి మరో పేరు శివాజీ

## -శివాజీ మహారాజ్ ఆశయ సిద్ధికి యువత పాటుపడాలి



మందమర్రి ఫిబ్రవరి 20: వార్త మిర్రర్ ప్రతినిధి ధైర్యానికి,ధీరత్వానికి మరో పేరు చత్రపతి శివాజీ మహారాజ్ అని శివాజీ మహారాజ్ ఆశయ సిద్ధికై యువత పాటుపడాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్, నాయకులు దుర్గం అశోక్ లు కోరారు. చత్రపతి శివాజీ జయంతి వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ హిందూ కమిటీ ఆద్వర్యంలో పట్టణంలోని పాతబస్టాండ్ నుండి మార్కెట్ మీదుగా పాలచెట్టు వరకు మెగా ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,యువత చెడు మార్గంలో పయనించకుండా మహనీయుల ఆశయాలను, ఆలోచన విధానాలను అనుసరిస్తూ, మంచి మార్గంలో పయనించి ప్రయోజకులు కావాలని సూచించారు.చత్రపతి శివాజీ విదేశీ దురాక్రమదారులతో ఎన్నో యుద్ధాలు చేసి,దేశ మహిళలను, ప్రజలను కాపాడి,హిందూ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశాడని, అదేవిధంగా అఖండ భారతంలో ఎన్నో రాజ్యాలు మొగలులా ఆధీనంలో ఉండి, హిందువులను ఎంతో హింసిస్తుంటే, శివాజీ వారందరినీ ఓడించి, అఖండ భరత్ ను సుసాధ్యం చేసిన వీరుడని కొనియాడారు. ప్రజలంద శివాజీ స్ఫూర్తితో దేశాన్ని కాపాడాలని, సమాజంలో ఉన్న అంతరాలను తొలగించి, అందరూ ఐక్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ లో త్వరలో ఏర్పాటు చేయబోయే ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘునాథ్ 50వేల రూపాయల విరాళాన్ని ప్రకటించగా, ఆయనకు పట్టణ హిందూ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ కమిటీ సభ్యులు శివ, సంతోష్, ప్రసాద్, పిట్టల సుధాకర్, ఆవుల సాగర్, మాయా రమేష్,రాకేష్, బండారి రవికుమార్, రొడ్డ మోహన్, సుమన్, దీక్షితులు, సురేష్, అభిలాష్ లు పాల్గొన్నారు.



## కష్టపడి చదువి ఉన్నత లక్ష్యాలు సాధించాలి

మందమర్రి ఫిబ్రవరి 20: వార్త మిర్రర్ ప్రతినిధి విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం కిష్టయ్య, మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ రవికుమార్ లు సూచించారు.పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు, స్పోర్ట్స్ డే ఉత్సవాలను కళాశాల ప్రిన్సిపాల్ ఎం కిష్టయ్య అధ్యక్షతన మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించి,తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ప్రిన్సిపల్ కిష్టయ్యను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు టి ఉషారాణి, కె చంద్రకళ, ఎం రామయ్య, ఆర్ రాజమల్లు,కె జగన్మోహన్, ఎస్ మహేష్, ఈ ప్రభాకర్, బి ప్రదీప్,ఎం కోటేశ్వర్, వి శ్రీకాంత్, ఎండి వజీర్, సిహెచ్ బానేష్, కె నరసింహ, సిహెచ్ సతీష్, ఏ అనిత లు పాల్గొన్నారు.



## భూ కబ్జాలకు యత్నించిన ఆరుగురు బిజెపి నాయకులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు

వార్త మిర్రర్ శంషాబాద్భూ కబ్జాకు యత్నించిన ఆరుగురు బిజెపి నాయకులను అరెస్టు చేసి రిమాండ్ తరలించిన ఘటన మంగళవారం శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో పరిధిలో చోటుచేసుకుంది. శంషాబాద్ ఏసిపి శ్రీనివాస రావు మీడియాకు వివరాలను వెల్లడించారు. మండల పరిధిలోని చౌదరి గూడెం గ్రామంలో గత సంవత్సరంలో మూసా సిద్ధికి అనే వ్యక్తి కేఎంఆర్ వెంచర్స్ పేరిట వివిధ వెంచర్లను నిర్మించడం జరిగిందని అందులో భాగంగా డాక్టర్స్ కాలనీలో 30 మందికి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. శనివారం సదరు ప్లాట్ల యాజమాన్యాలు తమ ఫ్లాట్ల వద్ద రక్షణగా ఫ్రీ కాస్టింగ్ చూస్తుండగా అదే గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బిజెపి ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నాన్న వాళ్ళ కుమార్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మల్చలం మోహన్ రావు, మెండే కుమార్ యాదవ్, ఆయుబు, మాజీ వార్డు సభ్యుడు మామిళ్ల మల్లేష్, మన్నె ప్రవీణ్ అనే వ్యక్తులు ప్లాట్ యాజమాన్యాలపై దౌర్జన్యంగా దాడులకు దిగి వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు వారి సెల్ఫోన్లు గుంజుకుని బెదిరింపులకు పాల్పడినట్లు వివరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారుకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో శంషాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ఉన్నారు



## ప్రాచీన వారసత్వ సంపదను భావి తరాలకు అందిద్దాం

## పురాతన మెట్ల బావి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 20 : మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో సుమారు 90 లక్షల రూపాయలతో చేపడుతున్న అతిపురాతనమైన మెట్లభావి (కోనేరు) పునరుద్దరణ పనులను మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మంగళవారం నాడు పరిశీలించి పలు సూచనలు చేశారు.పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మహేశ్వరం నియోజకవర్గములో పురాతన,ప్రాచీన కట్టడాలు కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.



## సిరిపురం యాదయ్య విగ్రహానికి నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 20 : తెలంగాణ ఉద్యమ అమరవీరులు కీర్తిశేషులు "సిరిపురం యాదయ్య " గారి వర్ధంతి సందర్భంగా మహేశ్వరం గేటు దగ్గర వారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



## రంగారెడ్డి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 20 : ఈరోజు రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశము జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ,శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, స్థానిక జిల్లా కలెక్టర్ శశాంక హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ అనిత రెడ్డి ఎజెండా అంశాలపై చర్చను ప్రారంభించారు. ఎజెండా అంశాల వారీగా ఉన్న సమస్యలను పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ శాఖ పై చర్చిస్తుండగా వేసవి సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా, తాగునీటి సరఫరాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఇంటింటికి మంచినీరు సరఫరా జరిగేలా ప్రాణాలికబద్ధంగా వ్యవహరించాలని ఆర్డబ్ల్యూస్ అధికారులను సూచించారు. అవసరమైన చోట పైపులైన్లు వేసి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యాశాఖ పై చర్చిస్తూ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరగా వాటిని వెంటనే పరిష్కరించాలని చైర్పర్సన్ అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ సంబంధిత సిబ్బంది లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఖచ్చితంగా డాక్టర్ మరియు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ గారిని సూచించారు. ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్, జడ్పిటిసిలు, ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కందుకూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు

వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 20 : ఈ రోజు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్ధిల్లా శ్రీధర్ బాబు ,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ,వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి గార్లను కందుకూరు మండల్ మాజీ అధ్యక్షులు సభవత్ కృష్ణ నాయక్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి, మండల్ కో –ఆర్డినేటర్ మొహ్మద్ ఆఫ్జల్ బేగ్ ,బూత్ అధ్యక్షులు బుక్క పాండు రంగా రెడ్డి, సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్, వత్తుల నారాయణ బుక్క మహేందర్ రెడ్డి తదితరులను కలిసి పాల్గొనడం జరిగింది .

## జేఈఈ మెయిన్స్ కు అర్హత సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 20 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోతుకుంట లోని మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థిని పల్సం భవ్య శ్రీ జేఈఈ 2024 ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్హత సాధించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి రాము భవ్యశ్రీని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం కూడా ఎన్నో ఎంసెట్ ఎంబిబిఎస్ ర్యాంకులు సాధించి కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చినందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈవిధంగా ప్రతి పోటీ పరీక్షలతో పాటు,ఎన్ ఎంఎంఎస్ లో కూడా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. స్కూల్, కళాశాల అధ్యాపక బృందం రోజువారి తరగతులతోపాటు కాంపిటీషన్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, మోటివేషన్ గైడ్స్ ఉండటంతో పాటు, విశాలమైన లైబ్రరీ డిజిటల్ తరగతుల నిర్వహణ వారి విజయానికి కారణమయ్యాయని అన్నారు. అనుభవం కలిగిన అధ్యాపకులు బోధించి కాంపిటేషన్ జేఈఈ మెయిన్స్ లో అర్హత సాధించడానికి సఫ లీకృతం చేసిన అధ్యాపక బంధానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అభి నందించిన వారిలో కే రమేష్ అనసూయ ప్రవీణ్ పూర్ణిమ సుస్మిత కనకదుర్గ పృథ్వీరాజ్ రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## బ్రాహ్మణ సంక్షేమ భవనానికి సహకరిస్తా. ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి:-20 (వార్త మిర్రర్)

మిర్యాలగూడ పట్టణంలో బ్రాహ్మణుల ఎన్నో ఏండ్ల కల అయినా బ్రాహ్మణ సంక్షేమ భవనం సమస్యను త్వరలో పరిష్కరిస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు . మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని శివాలయంలో జరిగిన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండాలని కోరారు. వారికి సమావేశాలు నిర్వహించుకోవడానికి సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఈ సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించి వారికి శాశ్వత భవన ఏర్పాటుకు సహకరిస్తానని అన్నారు. మిర్యాలగూడ మున్సిపల్ చైర్పర్సన్ భార్గవ్ మాట్లాడుతూ బ్రాహ్మణులకు అపరకర్మలు చేసుకోవడానికి అనువైన స్థలాన్ని పరిశీలించి త్వరలో కేటాయిస్తామని తన వంతు సహకారం ఇస్తానని చెప్పారు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ బండారు కుశలయ్య మాట్లాడుతూ బ్రాహ్మణుల కు దేవాలయం తరఫున సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ బ్రాహ్మణులకు అన్ని విధాల సహకరిస్తానని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు బోయినపల్లి వెంకటరమణా రావు, చెన్నూరి గిరిధర్ రావు, పులి కృష్ణమూర్తి , వెంకటరామయ్య శర్మ, పుల్లభట్ల లక్ష్మీ నర్సయ్య శర్మ, పైడిమర్రి ప్రసాద్ శర్మ, చిట్యాల శ్రీనివాస్ శర్మ వెంకటరమణ శర్మ, శివాలయం కార్యదర్శి మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 20యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన వ్యక్తి ఇటీవల గుండెపోటుతో ఖలీల్ మరణించడం జరిగింది. వారి కుటుంబానికి 5,000/ ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు,జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ సుంకిశాల పరమేశ్,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నరసింహ, జనరల్ సెక్రటరీ కోడితాల కరుణాకర్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సురేష్ బి ఎల్ ఏ లు కొప్పుల బాలరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెర అంజయ్య ,కసిరబోయు ననరసింహ,శీను,రాజు తదితరులు పాల్గొన్నారు



## ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం సృజన్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వి ఎస్ఎస్ ప్రభాకర్ దిష్టి బొమ్మ దగ్ధం

సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఫిబ్రవరి 20.. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కాంగ్రెస్ నాయకురాలు దీపదాస్ మున్షి పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఎన్ ఎస్ యు ఐ తీవ్రంగా మండిపడింది. ఈ మేరకు నగరంలో ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ రావు దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్ఎస్ యు ఐ ఉపాధ్యక్షుడు ఆదం సృజన్ కుమార్ మాట్లాడుతూ బెంగాల్ టైగర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ కులగలనా సందర్భంగా మరియు బీసీ అయినటువంటి బొంతు రామ్మోహన్ కాంగ్రెస్ లో దీపా దాస్ మున్షి గారి ఆధ్వర్యంలో చేర్చుకోవడం గాంధీభవన్ చేసుకున్న సంబరాలను జీర్ణించుకోలేక కాంగ్రెస్ చేస్తున్న ప్రజా పాలనలో బీసీ ల అభివృద్ధి నీ తట్టుకోలేక పోవడమే కాక బీసీల వ్యతిరేకులని బిజెపి నిరూపించుకుందని ఆరోపించారు. దీపా దాస్ మున్షి పై బిజెపి వాళ్లు చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని తెలుపుతూ లేకపోతే హైరాబాద్ రోడ్లపై తిరగనీయం అని హెచ్చరిస్తూ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ దిష్టి బొమ్మ దగ్ధం చేసినట్టు ఆదం సృజన్ కుమార్ పేర్కొన్నారు.




## సామాజిక న్యాయం సచ్చిపోయింది సామాజిక న్యాయస్ఫూర్తితో విఏ సి సి పనిచేస్తుంది

మందమర్రి ఫిబ్రవరి 20: వార్త మిర్రర్ ప్రతినిధిసామాజిక న్యాయం సచ్చిపోయిందని విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ కౌన్సిల్ చైర్మన్ డా. రాజలింగు మోతె అడ్వకేట్ అన్నారు. మంగళవారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఏండ్లుకావొస్తున్న సామాజిక న్యాయం అందనిద్రాక్ష గానే మిగిలిందిన్నారు. సామాజిక న్యాయస్ఫూర్తితో రూపుదిద్దుకున్న రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వస్తున్న పాలకులు ఆ స్ఫూర్తిని మరుస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాల్లో సమన్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వనరులు, సంపదపై ప్రజలందరికీ సమాన వాటాలు దక్కడమే సామాజిక న్యాయమని ఆయన అన్నారు. సామాజిక న్యాయం పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సామాజిక న్యాయస్ఫూర్తితోనే విఏసిసి పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో విఏసిసి సభ్యులు దుర్గం వెంకటేష్, మాదాసు శ్రీకాంత్ యాదవ్, కలవల సతీష్ కుమార్, కరుణాకర్ లు పాల్గొన్నారు.



## దేవరకొండ లో పట్టపగలే దొంగల బీభత్సం నగదు, బంగారం చోరీ

దేవరకొండ ఫిబ్రవరి 20 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణం లో పట్టపగలే దొంగలు బీభత్సం సృష్టించిన ఘటన దేవరకొండ బస్టాండ్ పరిధిలో జరిగింది. వివరాలోకి వెళ్తే...చారగొండ గ్రామానికి చెందిన కేశబోయిన యాదమ్మ అనే మహిళా ఉదయం సొంత గ్రామం చారగొండ నుండి హైదరాబాద్ కు బయలుదేరింది. చారగొండ నుండి ఆటోలో దేవరకొండ బస్టాండ్ వరకు చేరుకొని, హైదరాబాద్ బస్సు కోసం దేవరకొండ బస్టాండ్ లో ఎదురుచూస్తుండగా మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో దొంగలు ఆమె దగ్గర వున్నా సంచిని కోసి రూ. 50 వేల రూపాయలు మూడు తులాల బంగారాన్ని దొంగిలించారు. నగదు,డబ్బులు దొంగలు ఎత్తుకెళ్లడంతో మహిళా కన్నీరుమున్నీరుగా విలపించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికకు గ్రీన్ సిగ్నల్ ఈ నెల 28న కౌన్సిల్ ప్రత్యేకసమావేశం

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 20:జగిత్యాల మున్సిపల్ చైర్మన్ ఏడాదికి పైగా ఖాళీగా ఉండి ఇంచార్జి చైర్మన్ పాలనలో సాగుతుండగా చైర్మన్ ఎన్నికకు ఎన్నికల కమిషన్ ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందిజిల్లా కలెక్టర్ ద్వారా నియమించబడిన ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించాల్సిందిగా ఉత్తర్వులు ఎన్నికల సంఘం ఇచ్చింది స్పెషల్ ఆఫీసర్ కౌన్సిల్ సభ్యులతో ప్రత్యక్ష సమావేశం నిర్వహించేందుకు ఈనెల 24 లోపు మున్సిపల్ కార్యాలయం అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసిందిచైర్పర్సన్ నియామక ప్రక్రియకు సంబంధించి ఫిబ్రవరి 28 న ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు

## నామినేటెడ్ పదవుల్లో ముదిరాజులకు అవకాశం కల్పించాలి

## ముదిరాజ్ మహాసభ యువజన సంఘం జిల్లా నాయకులు- దేప శ్యాంసుందర్ ముదిరాజ్



చౌటుప్పల్, వార్త మిర్రర్: నామినేటెడ్ పదవుల్లో ముదిరాజులకు అవకాశం కల్పించాలని ముదిరాజ్ మహాసభ యువజన సంఘం జిల్లా నాయకులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ముదిరాజులు శక్తివంచన లేకుండా కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న ముదిరాజులు అనాదిగా అణిచివేతకు గురవుతున్నారని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఆర్థిక సామాజిక రంగాల్లో వారు వెనుకబడిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ముదిరాజుల సంక్షేమాన్ని పక్కన పెట్టిందిని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడం కోసం ముదిరాజులు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన వారిని విశ్వసించని ముదిరాజులు కాంగ్రెస్ పార్టీ వైపు నిలిచారని గుర్తు చేశారు. రాబోయే కీలక పదవుల్లో ముదిరాజులకు సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ముదిరాజులకు ఎంతో విశ్వాసం ఉందని అన్నారు. ముదిరాజులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ముదిరాజుల ఆకాంక్షాల్ని తమ ప్రభుత్వం నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## నేరేడు గోమ్ము మండలం లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలునాయక్

నేరేడు గోమ్ము ఫిబ్రవరి 20 వార్త మిర్రర్ :దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని గ్రామల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం నాడునేరేడుగొమ్ము మండలంలోని పలుగుతండా, తిమ్మాపూర్, నేరేడుగొమ్ము, కొత్తపల్లి, పెద్దమునిగల్, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మోసంగడ్డ తండాలోనూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరంగువ్వలగుట్ట తండాలో నీటి సమష్య, మరియు ఇతర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకురావడంతో సమష్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎమ్ సి చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, పాప నాయక్, బిక్కునాయక్, యుగంధర్ రెడ్డి, కిన్నెర హరికృష్ణ,గడ్డం వెంకటయ్య, సోమని నాయక్, బస్వారెడ్డి, సురేందర్ రెడ్డి, యాదయ్య, సుధాకర్, గణేష్, రమేష్, శభాష్, గిరి యాదయ్య, సుధాకర్ పులికంటి పాల్గొన్నారు.




## అయోధ్య రాముడి దర్శనం కోసం ప్రత్యేక రైలులో బయలుదేరిన బిజెపి నాయకులు

దేవరకొండ ఫిబ్రవరి 20 వార్త మిర్రర్ దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి బీజేపీ నాయకులు కార్యకర్తలు మంగళవారం నాడు భువనగిరి రైల్వే స్టేషన్ లో ప్రత్యేక రైలు లో అయోధ్యకు బయలుదేరడం జరిగింది.. ఈ సందర్భంగా బీజేపీ నల్లగొండ ఉపాధ్యక్షులు అంకురి నర్సింహ మాట్లాడుతూ...500 సంవత్సరాలు ఎంతో మంది కలలు కన్న హిందువుల కలను నరేంద్ర మోడీ పాలనలో నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని, ఎంతో మంది పోరాట ఫలితంగా అయోధ్య రాముడి దర్శనం మనకు దక్కడం చాలా గొప్ప విషయం అని, దేశంలోని ప్రతి ఒక్క హిందువు అయోధ్య ను సందర్శించి ధన్యులు కావాలని కోరారు..అలాగే భారతీయ జనతా పార్టీ నాయకుల, కార్యకర్తల కోసం ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం దర్శన భాగ్యం కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని అన్నారు. ఈ సందర్భంగా వారితో జిల్లా నాయకులు, దేవరకొండ నియోజక వర్గం నాయకులు ఉన్నారు..




## రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికైన సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెల్పిన ఆత్మకూరు(ఎం)మండల, గ్రామ శాఖల అధ్యక్షులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 20 :

రాజస్థాన్ నుండి రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికైన సోనియా గాంధీకి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి మరియు కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతగని మల్లేషం గౌడ్ లు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.



## రాజ్యసభ సభ్యుడిగా అనిల్ కుమార్ యాదవ్ ఎన్నిక సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 20 : రాజ్యసభ సభ్యుడిగా అనిల్ కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం రోజు అసెంబ్లీలో జరిగిన ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి సర్టిఫికెట్ అందజేశారు.రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ సర్టిఫికెట్ అందుకున్న సమయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారితో ఉన్నారు.అనంతరం మీడియా సమావేశంలో పాల్గొని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలో అసెంబ్లీ ఎన్నికల్లో గొల్ల కురుమలు 99శాతం ఓటు వేసి గెలిపించారన్నారు.రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా గొల్ల కురుమలు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి,జాతీయ అధ్యక్షుడు ఖర్గేకి,భావి ప్రధాని రాహుల్ గాంధీకి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,గొల్ల కురుమలు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,గొల్ల కురుమలు కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే గొల్ల కురుమలకు అభివృద్ధి జరుగుతుందని గొల్ల కురుమలకు పెద్ద పీట వేసినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## కూరెళ్ళలో ఎండుతున్న వరిపంట చేనులు అదుకోవాలంటుంటున్న రైతులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 20 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామం మంగళవారం రోజు గ్రామానికి చెందిన మారుపాక అంజయ్య ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని వరిపంట సాగుచేశారు. పంటచేను పొట్టకు వచ్చే దశలో భూగర్భజలాలు అడుగంటి బావి, బోరుబావులు ఎండిపోవడంతో ఐదు ఎకరాల పోలంలో మూడు ఎకరాల పోలం ఎండిపోవడంతో రైతు ఏమిచేయలేని పరిస్థితుల్లో ఎండిపోయిన వరిపంట చేనును గొర్రెలను తోలి వాటికి మేతగా మేపటం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయగలరని వేడుకుంటున్నామంటున్న కూరెళ్ళ రైతులు.

## బిజెపి విజయ సంకల్ప యాత్ర

### "మండలంలో నిర్వహించే రోడ్ షో లో పాల్గొంటున్న బిజెపి జాతీయ నాయకులు"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 20 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో నేడు (తేదీ: 21- 02- 2024, బుధవారం రోజున)మధ్యాహ్నం 12:30 నిముషాలకు విజయ సంకల్ప యాత్రలో భాగంగా మండలానికి భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ ,మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్,జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ విచ్చేయుచున్నారు. మండలంలోని రాయిపల్లి గ్రామంలో రోడ్ షో ప్రారంభమై ఆత్మకూరు పట్టణం మెయిన్ రోడ్డు మీద రోడ్ షో లో రాజేందర్ ప్రసంగించి,రహింఖాన్ పేట ఖప్ర యిపల్లి మీదుగా మోత్కూర్ చేరుకుంటారు .ఆత్మకూరు(ఎం) మండలంలోని అన్ని గ్రామాల బూత్ అధ్యక్ష,కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా,మండల నాయకులు,అన్ని మోర్చల అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని బిజెపి చేపట్టిన విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయగలరని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి కోరారు.



## ఇంటర్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 20:- (వార్త మిర్రర్)ఇంటర్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి మిర్యాలగూడ ప్రభుత్వ కళాశాలకు పేరు తీసుకురావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మంగళవారం కళాశాలలో జరిగిన వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆగిన కళాశాల భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయిస్తానన్నారు. విద్యార్థులందరూ కన్నతల్లిని, జన్మభూమిని, ఉన్న వారిని అందరూ గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. జిల్లా ఇంటర్ విద్యా పర్యవేక్షణ అధికారి దస్రునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం సాధించేందుకు కృషి చేయాలన్నారు. క్రమశిక్షణ పట్టుదలతో చదివి అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యం, ఆహారపు అలవాట్ల గురించి తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సిజేఎస్ఎస్ దివ్యాంగ చైతన్య చార్టర్ ప్రెసిడెంట్ కోల సైదులు ముదిరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ ధనరాజ్, లెక్చరర్లు హెమ్లు నాయక్, పి.వెంకటరమణ, పద్మ, మేరీ, షిబా, బాలాజీ, నయీమ్, ప్రణీత, సూరారెడ్డి లెక్చరర్స్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# గురు నానక్ విద్య సంస్థలో మహిళా భద్రతపై కార్యక్రమం



వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 20 ఇబ్రహీంపట్నం గురునానక్ విద్యాసంస్థలో మంగళవారం మహిళలు, కాలేజీ విద్యార్థినులు, ఆడపిల్లలపై జరుగుతున్నసంఘ వ్యతిరేక కార్యకలాపాలపై రాచకొండ పోలీస్ కమిషనరేట్ మహిళా భద్రత విభాగం, నేషనల్ సర్వీస్ స్కీం (ఎన్ ఎస్ ఎస్ ) ఆధ్వర్యంలో అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టి ఉష విశ్వనాథ్, డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ ఎస్ వెంకటేశం, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ రాచకొండ మహిళా భద్రత విభాగం తరపున షీ టీం సిబ్బందితో పాల్గొనడం జరిగింది. టీ ఉష విశ్వనాథ్ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ మహిళల భద్రతకు సంబంధించిన కీలక అంశాలను ప్రస్తావిస్తూ వారి భద్రతపై అవగహన కల్పించడానికి గురు నానక్ విద్యాసంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆమె చెప్పారు. సదస్సులో పాల్గొన్న మహిళా సిబ్బంది మరియు అమ్మాయిలను ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తూ ఈరోజుల్లో ప్రేమ పేరుతో ఎన్నో దారుణాలు జరుగుతున్నాయని అబ్బాయిలు వారిని ప్రేమించాలని ఒప్పుకోక పోతే దారుణాలకు పాల్పడడం వంటివి ఈరోజుల్లో సాధారణంగా జరుగుతున్నాయని, అలాంటి టాక్సిక్ రిలేషన్షిప్ నుండి బయటపడడానికి అమ్మాయిలు చాల బయపడి వారికీ బ్రేక్ అప్ చెప్పేస్తే ఎలా స్పందిస్తారో అని, సోషల్ మీడియా ద్వారా గతంలో వారితో ఉన్నటువంటి ఫోటోలు గాని వీడియోలు గాని ఎక్కడ వైరల్ చేసి అల్లరిపాలు చేస్తారని, అలాంటి టాక్సిక్ రిలేషన్షిప్ కి భయపడుతూ వారి వేధింపులు మౌనంగా భరిస్తూ కనీసం వారి తల్లిదండ్రులకు కూడా చెప్పుకోలేని పరిస్థితులు ఉన్నాయని ఆమె చెపుతూ తల్లిదండ్రుల వద్ద ఎలాంటి రహస్యాలు దాచిపెట్టకుండా వారితో సమస్యను చెప్పుకున్నట్లైతే సమయానికి తగిన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో జరగబోయే అవాంఛనీయ సంఘటనలకు దూరంగా ఉండొచ్చని ఈ సందర్బంగా ఆమె వివరించారు. అలాగే సదస్సులో పాల్గొన్న అమ్మాయిలను ఉద్దేశించి కమిషనర్ మేడం మాట్లాడుతూ ఎవరైనా ప్రపోస్ చేస్తే ఆలోచించించి నిర్ణయం తీసుకోవాలని తొందరపాటు చర్యలకు పాల్పడి తమ భవిష్యత్తును పాడుచేసుకోవద్దని సూచిస్తూ తమ తల్లితండ్రులను దృష్టిలోపెట్టుకుని ప్రవర్తించాలని చెప్పారు. అమ్మాయిలు ఎలాంటి అపాయంలో ఉన్న లేదా అభద్రతా భావంలో ఉన్న ధైర్యంగా సమస్యను ఎదుర్కోవాలని వెంటనే ఇంట్లోవారి సహాయం తీసుకోవడమో లేదా పోలీసుల సహాయం తీసుకోవాలని, పోలీసు స్టేషన్ కి వెళ్లనవసరం లేకుండానే షీ టీం కి ఫోన్ చేస్తే వారు మీ వివరాలు గోప్యాంగ ఉంచి మీకు తగిన సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. కమీషనర్ మేడం తల్లితండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మాయిలు ఏదైనా అపాయంలో ఉండి మీకు సమాచారం ఇచ్చినట్లయితే వారిని అనుమానించి ఇబ్బంది పెట్టకుండా వారి పరిస్థితిని అర్థంచేసుకొని ప్రేమతో వ్యవహరించి పరిస్థితిని అదుపు చేయాలనీ అలాకాని సమయంలో పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు.అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ జీ వెంకటేశం,తమ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అమ్మాయిలను మహిళా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతు మహిళలు, ఆడపిల్లల పట్ల జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ నేరాలను పరిష్కరించే దిశగా పోలీసు మహిళా విభాగం, షీ టీం వారి సహకారంతో చేస్తున్న కృషిని అయన వివరించారు.విద్యాసంస్థల వైస్ చైర్మన్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ ఎస్ షైనీ కార్యాక్రమం గురుంచి తమ సందేశంలో ప్రస్తావిస్తూ మహిళలు మరియు విద్యార్థినుల భద్రతకు తాము ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపడుతున్నామని చెపుతూ వారి భద్రతకు ఎప్పుడు కట్టుపడి ఉంటామని ఇలాంటి కార్యక్రమాల ద్వారా అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనరేట్ మహిళా భద్రత విభాగం వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసారు. కార్యక్రమంలో కె వెంకట్ రావు డైరెక్టర్, ఎస్ శ్రీనాథరెడ్డి ప్రిన్సిపాల్, పి పార్ధసారధీ జాయింట్ డైరెక్టర్, ఇతర విభాగ అధిపతులు పాల్గొని అవగాహన సదస్సులో ప్రసంగించి తమ అభిప్రాయాలను తెలియచేసారు.



## నూతన శివాలయంలో శివ స్వాముల కన్నుల పండుగ మహా పడిపూజ

### కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 20చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి వలిగొండ రోడ్డులో ఉన్న నూతన శివాలయంలో శివ స్వాములు మహా పడిపూజ జరిపించారు.శివలింగానికి పంచామృత అభిషేకాలు చేసి పడి వెలిగించారు. అలాగే భక్తులు భారీ సంఖ్యలో వచ్చి శివలింగానికి ఘనంగా పూజలు చేశారు అనంతరం శివ స్వాములు భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజుగారు శివలింగానికి హారతి ఇచ్చి పూజలు జరిపించారు. వివిధ ప్రాంతాల నుంచి శివ స్వాములు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు శంకర్ స్వామి దాస్ కుక్కల నరసింహ జూన్ శంకరయ్య వీరమల్ల దాసు శంకర్ నాయక్ ప్రభాకర్ సాయి విగ్నేష్ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ మరియు శివ స్వాములు భక్తులు పాల్గొన్నారు.




## యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి అందరూ సహకరించాలి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి :-20( వార్త మిర్రర్) నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం లో మంగళవారం నిర్వహించిన పర్యావరణ అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటు చేసే థర్మల్ విద్యుత్ కేంద్రం దేవాలయం లాంటిదని కావున పార్టీలకు అతీతంగా వైటీపీఎస్ నిర్మాణానికి అందరూ సహకరించాలి అని అన్నారు. ఈ పవర్ ప్లాంట్ లో స్థానికులకు 70% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పవర్ ప్లాంట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారంతో పాటు ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలి అని అధికారులను కోరారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలు సకాలంలో విధులకు హాజరు కావాలి ఎంపిడిఓ రాజేశ్వర్

మందమర్రి ఫిబ్రవరి 20: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలు సకాలంలో విధులకు హాజరు కావాలని నిర్దేశించిన పనులను పూర్తి చేయాలని ఎం పి డి ఓ రాజేశ్వర్ సూచించారు.మండలంలోని పోన్నారం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు.కులీలందరు తప్పనిసరిగా రెండు లీటర్ల వాటర్ బాటిల్ వెంట తీసుకు రావాలని,అలాగే ఉదయం 7 గంటలకు పనులకు రావాలని 11 గంటల పనులు చేసి కేటాయించిన కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు. అలాగే కూలీలు లేబర్ ఇన్సూరెన్స్ మీ సేవ ద్వారా నమోదు చేసుకోవాకని అన్నారు. ఆయన వెంట ఎంపిఓ బీరయ్య, ఏపీఓ రజియా సుల్తానా,ఈసి రఘు, టిఏ రాజమల్లు,పంచాయతీ సెక్రెటరీ హరీష్,ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య,లు పాల్గొన్నారు.



## నూతన శివాలయంలో అశేష జనావాహిని, మధ్యన మహా పడిపూజ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 20చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో నూతన శివాలయంలో మహా పడిపూజ కన్నుల పండుగగా జరిగినది. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రత్యేక పూజ నిర్వహించడం జరిగింది. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఈ మహా పడిపూజ కార్యక్రమంలో అశేష జనావాహిని, శివ స్వాములు పాల్గొని భగవంతుని కృపాకటాక్షములకు పాత్రులు కావాలని అన్నారు. పరమశివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరి మీద ఉండాలని భగవంతుని కోరుకున్నాను అన్నారు. శివ నామ స్మరణతో ప్రాంగణం మొత్తం మారుబోగింది.ఇలాంటి దివ్యమైన కార్యక్రమంలో పాలుపంచుకున్న శివ స్వాములకు శివ భక్తులకు టాక్టర్ యూనియన్ మాజీ అధ్యక్షులు చెవగోని వెంకటేష్ గౌడ్, శివ స్వాములకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..

## భూగర్భజలాలు వినియోగంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 20 :

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రోజు నిర్వహించిన భూగర్భజలాలు లభ్యత వాటి స్థితిగతులపైన ప్రకృతి సమకుర్చిన వనరులలో భూగర్భజలాలు అవగాహన కార్యక్రమంలో భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జ్యోతి కుమార్ కలెక్టర్ కార్యాలయంలో ప్రారిశ్రామిక వేత్తలకు, వాణిజ్య వేత్తలకు నిర్వహించిన కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ హనుమంత్ కే జెడంగే మాట్లాడుతూ ప్రకృతికి సంబంధించిన వనరులలో భూగర్భజలాలను పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు.



## గత దొరల పాలనలో అంతా దోపిడీ.టీడీపీ నేత ఐలయ్య యాదవ్ సంక్షేమం పేరుతో స్వాహా చేసిన బిఆర్ఎస్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 20 బిఆర్ఎస్ పది సంవత్సరాల దొరల పాలనలో అంతా దోపిడీ జరిగిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు టీడీపీ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రస్తుత రాజకీయాల మీద టిడిపి ముఖ్య నాయకుల సమావేశం జరిగిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటు తర్వాత తెలంగాణ ప్రజలు కెసిఆర్ ని నమ్మి పది సంవత్సరాలు రాష్ట్ర అప్ప చెప్పితే ప్రజా సంపదను కొల్లగొట్టి బిఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రులు ఎమ్మెల్యేలు మొత్తము లూటీ చేశారని ఆరోపించారు. దళిత బంధు. గొర్రెల పంపిణీ. సీఎం రిలీఫ్ ఫండ్. గిరిజన.బీసీ సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతి అక్రమాలకు పాల్పడి నిధులను స్వాహా చేశారని ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి భూములను కొల్లగొట్టి దగా చేసి లక్షల కోట్లు దండుకున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని కృష్ణా జలాలు నేడు కెసిఆర్ పదవి పోగానే ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టులు ప్రజలపై కపట ప్రేమ చూపిస్తున్నారని అన్నారు . తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు ఒక్కరోజు ముందు నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఏపీ సీఎం జగన్ పోలీసులను పంపి ఆక్రమించు కొని సెంటిమెంట్ ను రెచ్చగొట్టి బిఆర్ఎస్ కు లబ్ది చేయాలని జగన్ చూశారని చెప్పారు. ఏపీకి వెళ్లే కృష్ణా జలాల వివాదం పేరుతో సెంటిమెంట్లు రెచ్చగొట్టి ఏపీలో రాబోయే సాధారణ ఎన్నికల్లో వైసీపీ జగన్ కు మేలు చేసేందుకు కెసిఆర్ డ్రామాలు ప్రజలు గ్రహించారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వారం రోజుల నుంచి విమర్శ చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల పట్ల ప్రజలలో చులకన భావం ఏర్పడిందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ కు కూడా టిడిపి పరిస్థితి వస్తదని చెప్పారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండి హన్ను. టిడిపి పార్లమెంట్ కార్యదర్శి సిలువేరు నరసింహ నాయకులు నల్ల పర్వతాలు బొమ్మిరెడ్డి మల్లారెడ్డి. ఎండీ వహిద్.తడక కోటేశ్వర్. సుంకరి జంగయ్య. పబ్బతి గోపాల్. గుర్రం నరసింహ. చిన్నం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ సారి పర్యవరణ ప్రజాభిప్రాయం ఎందుకు పెట్టారో చెప్పాలి



## ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 20 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం రోజు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ కుమార్ ని పరామర్శించినారు.

## నేడు మూటకొండూర్ మండలానికి వస్తున్న ఈటెల రాజేందర్



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 20 :

యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం ఏర్పాటుకు తనవంతు సహయ సహకారం అందించిన మాజీ మంత్రి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ నేడు(బుధవారం రోజున) మూటకోండూరు మండల కేంద్రానికి మధ్యాహ్నం 12:00 గంటలకు వస్తున్న సందర్భంగా గ్రామాల,మండల ప్రజలు అందరు ఈటెల రాజేందర్ కీ ఘన స్వాగతం పలకాల్సిందిగా మండల బిజెపి నాయకులు పీసరి తిరుమల్ రెడ్డి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.



## బదిలిపై వెళ్లిన ఎంపీడీవో లెంకల గీతారెడ్డికి ఘనంగా సన్మానం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 20 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ఎంపీడీవోగా పనిచేసిన ఎల్ గీతారెడ్డి బదిలీపై వెళ్లడం జరిగినది.మంగళవారం రోజున బదిలీపై వెళ్లిన ఎంపీడీవో గీతారెడ్డికి ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు ఎంపీపీ జడ్పిటిసి స్థానిక సర్పంచ్ తదితరులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నూతి రామేష్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ గీతారెడ్డి మండల పరిధిలోనిగ్రామపంచాయతీలకు తదితర శాఖలకు చేసిన సేవలనుకొనియాడారు. అనంతరం ఆమెకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించడం జరిగినది.అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో జితేందర్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి స్థానిక సర్పంచి బోళ్ల లలితా శ్రీనివాస్,వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ,ఎంపీటీసీలు కుందారపు యశోద, పల్లెర్ల భాగ్యమ్మ సామ రాంరెడ్డి, కాంట్రాక్టర్ అరూర్ నరసింహ, పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు వీసం నరేందర్ వలిగొండ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శిలు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో విజయలక్ష్మి కలిసిన అంగన్వాడి టీచర్లు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల పట్టణంలోని యం పి డి ఓ ఆఫీసులో నూతనంగా పదవి బాధ్యతల తీసుకున్న ఎంపీడీవో విజయలక్ష్మి మేడం మర్యాదపూర్వకంగా కలిసిఐసిడిఎస్ చిట్యాల సెక్టార్ సూపర్వైజర్ రోజా మేడం అంగన్వాడి టీచర్ అరుణ ,డి జ్యోతి ,సిహెచ్ శోభారాణి ,కే కృష్ణవేణి శాలువాతో సత్కరించడం జరిగింది



## 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, ఫిబ్రవరి 20:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలోని ఆలగడప గ్రామంలో అక్రమంగా నిర్వహించిన 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని మంగళవారం పోలీసులు పౌరసరఫరాల అధికారులు, పట్టుకున్నారు. ఆలగడప గ్రామంలో రేషన్ కార్డులదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేందుకు 13 క్వింటాళ్ల బియ్యాన్ని (26 బస్తాలు) అక్రమంగా జిల్లా బిక్షం అనే వ్యక్తి ఇంట్లో నిల్వ ఉంచగా నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడి మంగళవారం చేసి స్వాధీనం చేసుకున్నారు. సివిల్ సప్లై డిటి సురేందర్ సింగ్ పంచానామా చేసి బియ్యాన్ని పోలీసుల నుండి తీసుకున్నారు. జిల్లా బిక్షంపై 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు డిటి సురేందర్ సింగ్ తెలిపారు. బిక్షం తెల్ల రేషన్ కార్డు దారుల ఇంటింటికి తిరిగి 12రూపాయలు చొప్పున కిలో బియ్యం కొనుగోలు చేసి 18 రూపాయలకు విక్రయించే వాడని పోలీసులు తెలిపారు. అదేవిధంగా గోగువారిగూడెంలో 30బస్తాల పిడిఎస్ బియ్యం స్వాదినం చేసుకున్నారు.

## లిఏండ్లు గడిచిన ప్రాజెక్టు ప్రాంతాలలో కనిపించని పచ్చదన ఏర్పాటు

## ప్రజాభిప్రాయ సేకరణలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ, ఫిబ్రవరి:-20( వార్త మిర్రర్) యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ మళ్ళీ ఎందుకు పెట్టాల్సి వచ్చిందో ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. దామరచర్ల మండలంలోని వీర్లపాలెం వద్ద మంగళవారం చేపట్టిన పర్యావరణ ప్రజాభిప్రాయం సేకరణలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టు ఏర్పాటు చేసే ముందు ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందని ఆ సమయంలో విదేశీ బొగ్గు వాడుతామని చెప్పారని దానివలన పరిసర ప్రాంతాల ప్రజలకు భూములకు జంతువులకు వాతావరణానికి ఎలాంటి కాలుష్యం, ప్రాణాపాయం ఉండదని చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు స్వదేశీ బొగ్గును వాడేందుకు చూస్తున్నారని, దీనిపై న్యాయస్థానంకు వెళ్లడం వల్ల మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారని చెప్పారు. ఎందుకు స్వదేశీ బొగ్గు వాడుతున్నారో, మాట మార్చాల్సిన అవసరం ఎందుకొచ్చిందో ప్రజలకు వివరించాలన్నారు. ప్లాంటు నిర్మాణం సమయంలో సమీప ప్రాంతంలో 40% గ్రీనరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని కానీ ఒక్క మొక్క కూడా నాట లేదని చెప్పారు. ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని ఇప్పుడు గ్రీనరీ లేక, చెట్లు లేక గాలి, నీరు కలుషితమవుతున్నాయని దాని ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటిపై నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి పంట పూర్తిగా దిగుబడి తగ్గిపోయిందని తెలిపారు. ప్రస్తుతం దుమ్ము, దూళి వెదజల్లి పంటల పొలాలు, ఆహారం పై పడి అంతా కలుషితమై దాని ఫలితంగా ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వము ఈ ప్రాంత ప్రజల మేలు కోసం విద్యుత్తు ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నామని ఈ ప్రాంత ప్రజలకు మేలు కలుగుతుందని చెప్పటంతో ఒప్పుకున్నామని, ఈ థర్మల్ పవర్ ప్రాజెక్టు పర్యావరణం వల్ల ఈ ప్రాంత వ్యవసాయ భూములు నిస్సారమై పంటలు పండవని, ఈ ధర్మపవర్ ప్రాజెక్టు నుండి వచ్చే కాలుష్యం వల్ల మిర్యాలగూడ పట్టణం నుండి దామరచర్ల నుండి వీర్ల పాలెం ప్రాజెక్టు వరకు ప్రాజెక్టు ప్రభావిత%శీ% చేస్తున్నదని, భవిష్యత్తులో కాలుష్యం కారణంగా ఈ ప్రాంతంలో పంట పొలాలు పండే పరిస్థితి ఉండదని ప్రజలు అనారోగ్యాల పాలవుతారని, పశువులు, పక్షులు జీవించలేని పరిస్థితి ఉంటుందని అన్నారు. గత సంవత్సరం ఎండాకాలం దామరచర్ల



మండలంలో రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన సంఘటనలు ఉన్నాయని అన్నారు. ఈ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో అనేక గ్రామాలు ముంపుకు గురవుతున్న నర్సాపురం, వాడపల్లి, మరి కొన్ని గ్రామాలను ఆ జాబితాలో చేర్చలేదని దాని వలన ప్రజలు, రైతులకు పరిహార అందక నష్టపోయారని తెలిపారు. ఆ గ్రామాలను కూడా బాధిత గ్రామాలుగా చేర్చి అక్కడి రైతులకు పరిహారం అందించి న్యాయం చేయాలన్నారు. భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎంతో ఆశతో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముంపు బాధిత గ్రామల ప్రజలకు ఉచిత విద్య, వైద్యం, మంచినీరు అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అన్ని గ్రామాలలో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో చెట్లను పెంచి గ్రీనరీని పెంపొందించాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణ%శీ% ఉండేవిధంగా గ్రామాలను తీర్చిదిద్దాలన్నారు. ప్రాజెక్టు ప్రభావితం చూపే ప్రాంతం వరకు అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. రంగారెడ్డి మాట్లాడే సమయంలో ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన ప్రజలందరూ హర్షానికేతన0 ఎగరవేశారు.



## ప్రజలందరికీ పోలీసు వారి విజ్ఞప్తి

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 20ప్రజలందరికీ పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా వేసవి కాలంలో గ్రామాలలో ఆరుబయట నిద్రించేవారు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. విలువైన ఆభరణాలు మెడలో ధరించి ఆరుబయట,మేడ మీదనిద్రించకూడదు.గ్రామంలోని యువత గ్రామంలో ఎలాంటి దొంగతనాలుజరగకుండా పహారా తిరుగుతూ జాగ్రత్తలు పాటించాలి.గ్రామాల్లో ఎవరైనా రాత్రివేళ కొత్త వ్యక్తుల సంచారాన్ని గమనించినట్లయితే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసు వారికి తెలియజేయాలని ఎస్సై డి మహేందర్ లాల్ తెలిపారు.



## పెండింగ్ లో ఉన్న 3నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి సిఐటియు డిమాండ్

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 20 మంగళవారం తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయడం జరిగింది. 4వ తేదీన అంగన్వాడీ జేఏసీ సిఐటియు మరియు ఏఐటియుసి రాష్ట్ర నాయకత్వంతో నాటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ తో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పర్మనెంట్ బెనిఫిట్స్ అంగన్వాడి టీచర్లకు రెండు లక్షల ఆయనకు ఒక లక్ష ఆసరా పెన్షన్ చెల్లిస్తామని 65 సంవత్సరాలు లోపు రిటైర్మెంట్ అంగన్వాడీ టీచర్లకు ఆయనకు పిఆర్ఎస్ వర్తింప చేస్తామని తెలంగాణ రాష్ట్రం రెండవ పిఆర్సిలో ప్రభుత్వోద్యోగులకు ప్రకటించిన 5 శాతం ఐఆర్ అంగన్వాడీ ఉద్యోగులకు వర్తింప చేస్తామని, మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా సెలవు ఆన్లైన్ ఒకే యాప్ ఉండే విధంగా చేస్తామని మిగిలిన సమస్యలపై వాటిని ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ సమక్షంలో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పారు. మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె 2023 అక్టోబర్ 4న విరమించమని గుర్తు చేశారు. ఆ ప్రభుత్వం పోయింది. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం ఎన్నికల మనిపెస్టో లో చెప్పిన విధంగా మా సమస్యలు పరిష్కారం చేస్తుందని అనుకున్నామన్నారు. కానీ 3 నెలలు అవుతున్నా ఇప్పటివరకు జీతాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీచర్లు ఆయాలు జీవనం కొనసాగించాలంటే చాలా ఇబ్బందిగా ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మే నెలలో ఎండాకాలం సెలవులు ఇవ్వాలని.పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతున్నామన్నారు. కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఇతర డిమాండ్లన్నింటినీ పరిష్కారం చేయాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు , యూనియన్ జిల్లా కార్యదర్శి కవిత, అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, సీఐటీయూ ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, సి హెచ్ ఎల్లేష్, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి,జిల్లా నాయకులు వైదేవి, బేబీ బాలమణి ,జయమ్మ, యాదమ్మ, లక్ష్మి, జ్యోతి, సుకన్యల తోపాటు 600 మంది అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.



## పాలెంతండా అంగన్వాడిలో అన్నప్రాసన కార్యక్రమం

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి20 పాలెంతండా అంగన్వాడీ సెంటర్ లో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. సూపెర్వైసోర్ జ్ఞానేశ్వరి, టీచర్ సుజాత, ఆయా చాంది, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడటంలో వర్కింగ్ జర్నలిస్టుల విజయం

## -స్పందించిన ప్రభుత్వ అధికారులు

## -113,114 సర్వే నెంబర్లలో అక్రమ కట్టడాల తొలగింపు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 20 చౌటుప్పల్ పురపాలక కేంద్రం వలిగొండ రోడ్డులోని 113,114 సర్వే నెంబర్లలో గత కొంత కాలంగా భూ కబ్జాదారులు కోట్ల విలువైన భూమిని ఆక్రమించాలని విశ్వప్ర యత్నాలు చేస్తుండగా స్థానిక చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులు ఆర్డిఓ జగన్నాధ రావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సర్వే చేసి హద్దులు నిర్ణయించి కడిరాలను నటించడం జరిగింది. అలా జరిగిన మూడు రోజులకే అర్ధరాత్రి భూకబ్జాదారులు కడిరాళ్లను తొలగించి ఆ భూమిని ఆక్రమించాలని ప్రయత్నం చేయగా స్పందించిన చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులు అట్టి భూమిలో దీక్ష శిబిరాన్ని వేసి రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ విషయాన్ని పత్రికల ద్వారా, అధికారుల ద్వారా జిల్లా కలెక్టర్ వరకు తీసుకు వెళ్ళటం జరిగింది. వర్కింగ్ జర్నలిస్టులు వేసిన దీక్ష శిబిరాన్ని కూడా గుట్ట చప్పుడు కాకుండా అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తొలగించారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని అనేకమంది కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేశారు. అయినా కానీ అధికారుల ఆదేశాలను ధిక్కరించి కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తుండగా ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులు చేసిన రిలే నిరాహార దీక్షలు ప్రభుత్వ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన అధికారులు ఆ సర్వే నెంబర్లలోని అక్రమ కట్టడాలను మంగళవారం కూల్చివేయడం జరిగింది. ఇదంతా కూడా జర్నలిస్టులు చేసిన దీక్ష విజయ ఫలితమే. ఇట్టి విజయంలో పాలుపంచుకున్న చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.ఇకపై ఎక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమించిన జర్నలిస్టులు ప్రభుత్వ భూములను కాపాడడానికి సిద్ధంగా ఉంటారని చౌటుప్పల్ జర్నలిస్టులు నిరూపించారు. ప్రభుత్వ భూములను ప్రజా ఉపయోగాల కోసమే ఉపయోగించాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రంలో ఆరు లక్షలకు పైగా ఉన్న ఆటో కార్మికుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

## దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 20.. కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెట్టిన ఉచిత బస్సు ప్రయాణం పథక%శీ% మంచిదేనని ఆ యొక్క స్కీమును స్వాగతి స్తున్నామని దళిత జన కార్మిక సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ పేర్కొన్నారు.. కానీ ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో నడుపుతూ జీవనోపాధి పొందే ఎంతోమందికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపకపోవడంతో పలువురు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఉన్న ఆటో కార్మికులు వారి యొక్క కుటుంబాలను పోషించలేక ఈఎంఐ లు కట్టలేక,ఇల్లు అద్దేలు కట్టలేక పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి ఆటో కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వారికి జీవనోపాధి కోసం నెలకు రూ 15 వేల రూపాయలు వారి యొక్క ఖాతాలో జమ చేసి సంక్షేమం బోర్డు ఏర్పాటు చేసి (ఈఎస్ఐ) ( పీఎఫ్ ) సౌకర్యం కల్పించి ఆటో కార్మికులకు ఉచిత వైద్యం మరియు వారి యొక్క పిల్లలకు కూడా ఉచిత విద్యతో పాటు వైద్యం కూడా ప్రభుత్వం అందించాలని బొజ్జ రమేష్ విజ్ఞప్తి చేశారు. ప్రమాదవశత్తు కార్మికుల కు ఏమైనా జరిగితే రూ.20 లక్షల రూపాయలు ప్రకటించాలని బొజ్జ రమేష్ ప్రభుత్వాన్ని కోరారు.



## విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయండి అంటూ గోడ పత్రిక విడుదల

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 20 : యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణంలో బుధవారం రోజున విజయసంకల్పయాత్రలో భాగంగా బస్సు యాత్రను జయప్రదం చేయాలని మోత్కూరు బిజెపి మున్సిపల్ అధ్యక్షులు పోచం సోమయ్య కోరారు. మంగళవారం గోడ పత్రిక విడుదల చేస్తూ భాగ్యలక్ష్మి క్లస్టర్ బోనగిరి నుండి బయలుదేరి బుధవారం సాయంత్రం మోత్కూర్ కి చేరుకుంటుంది. ఈ యాత్రలో బిజెపి రాష్ట్ర నాయకులు ఈటల రాజేందర్ తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. ఈ యాత్ర చేనేత సహకార సంఘం నుండి స్వాగతంతో బైక్ ర్యాలీతో అంబేద్కర్ చౌరస్తా వద్ద ముగుస్తుంది. కావున మోత్కూరు పట్టణ మండల ప్రజలతో పాటు బిజెపి నాయకులు అభిమానులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గుజ్జ సోమ నరసయ్య, ఏనుగు జితేందర్ రెడ్డి, పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి మరాటి అంజయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఎడ్ల రాము, ఆర్ ఎస్ శ్రీనివాస్, రూరల్ మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు .




## యరో హారర్ మూవీ
# నెం.13 చిత్రం

కాలింగ్ బెల్', 'రాక్షసి' వంటి హారర్ థ్రిల్లర్స్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుని తనకంటూ ఓ ప్రత్యేకమైన బ్రాండ్‌ని ఏర్పరుచుకున్న దర్శకుడు పన్నా రాయల్'ఇంటి నెం.13' చిత్రంతో మరోసారి ప్రేక్షకుల్ని భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. డిఫరెంట్ మిస్టీరియస్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా మార్చి 1న రిలీజ్ అవుతోండగా ఈ చిత్రంతో పన్నా రాయల్ హ్యాట్రిక్ కొడతారని చిత్ర యూనిట్ కాన్ఫిడెంట్‌గా చెబుతోంది. రీగల్ ఫిలిం ప్రొడక్షన్స్ పతాకంపై డా. బర్కతుల్లా సమర్పణలో హేసన్ పాషా చిత్రాన్ని నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి మంచి స్పందన వచ్చింది. డిఫరెంట్‌గా ఉన్న టైటిల్.. అంతే డిఫరెంట్‌గా ఉన్న ఫస్ట్‌లుక్ ఆడియన్స్‌లో సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేస్తోంది. మార్చి 1న రిలీజ్ అవుతున్న నేపథ్యంలో 'ఇంటి నెం.13' రిలీజ్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్ర యూనిట్. ఈ సినిమాకి సంబంధించిన విశేషాలను దర్శకుడు పన్నారాయల్ వివరిస్తూ 'ఇప్పటివరకు తెలుగు ఆడియన్స్ ఎన్నో హారర్ సినిమాలు చూశారు. వాటికి పూర్తి భిన్నంగా ఉండే సినిమా ఇది. ఈ సినిమాలోని మిస్టరీ, సస్పెన్స్ ఆడియన్స్‌ని కట్టి పడేస్తాయి. సినిమాలో ప్రతి పది నిమిషాలకు వచ్చే ట్విస్ట్‌తో ఆడియన్స్ థ్రిల్ అవుతారు. హారర్ జోనర్‌లో 'ఇంటి నెం.13' డెఫినెట్‌గా ఒక కొత్త ట్రెండ్‌ని క్రియేట్ చేస్తుంది. టెక్నికల్ వేల్యూస్ ఈ సినిమాకి పెద్ద ప్లస్‌పాయింట్ అని చెప్పొచ్చన్నారు. ఈ తరహా సినిమాల్లో విజువల్ ఎఫెక్ట్స్‌కి ఎంతో ప్రాధాన్యం ఉంటుందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని హాలీవుడ్ టెక్నీషియన్స్‌తో విజువల్ ఎఫెక్ట్స్ చేయించామన్నారు. ఈ సినిమాకి మరో ప్లస్ పాయింట్ వినోద్ యాజమాన్య మ్యూజిక్ అని తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ఆడియన్స్‌ని థ్రిల్ చేస్తాడన్నారు. సబ్జెక్ట్ విపరీతంగా నచ్చడం వల్ల ఔట్‌పుట్ అద్భుతంగా ఉండాలన్న ఉద్దేశంతో నిర్మాత హేసన్ పాషాగారు ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా ఒక మంచి ప్రొడక్ట్‌ని బయటికి తెచ్చారని, మేం అనుకున్న దానికన్నా సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. తప్పకుండా ఇది ప్రేక్షకులకు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ నిస్తుంది' అన్నారు. ఇప్పటివరకు తెలుగు ఆడియన్స్ చూడని ఒక కొత్త తరహా చిత్రం 'ఇంటి నెం.13' . అతని గత చిత్రాలను ఎంత బాగా తీసారో వాటిని మించే స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కించారన్నారు. మార్చి 1న ఈ డిఫరెంట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. ఈ సినిమాను తప్పకుండా అందరూ ఎంజాయ్ చేస్తారు' అన్నారు. నవీద్‌బాబు, శివాంగి మెహ్రా, ఇర్ఫాన్, నికీషా, ఆనంద్‌రాజ్ (ఒనిజీనిట ఫీజీతీ), తనికెళ్ళ భరణి, పృథ్విరాజ్, నెల్లూరు సుదర్శన్, శివన్నారాయణ, సత్యకృష్ణ, విజయ రంగరాజు, రవివర్మ, దేవియాని తదితరులు ముఖ్యపాత్రలు పోషించిన ఈ సినిమాకు సంగీతం: వినోద్ యాజమాన్య, సినిమాటోగ్రఫీ: పి.ఎస్.మణికర్ణన్, ఎడిటింగ్: సాయినాథ్ బద్వేల్, కొరియోగ్రఫీ: కె.శ్రీనివాస్, మాటలు: వెంకట్ బాలగోని, పన్నా రాయల్, పాటలు: రాంబాబు గోశాల, నిర్మాత: హేసన్ పాషా, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: పన్నా రాయల్.

## ఓటీటీ దిశగా మోహన్ లాల్ మూవీ
### - 'మలై కోటై వాలిబన్'

మోహన్ లాల్ కి దేశవ్యాప్తంగా ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పనిలేదు. ఇప్పటికీ ఆయన కొత్తగా కనిపించడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ప్రయోగాలు చేస్తూనే వెళుతున్నారు. ఆయన తాజా చిత్రంగా 'మలైకోట వాలిబన్' రూపొందింది. లిజో జోస్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, జనవరి 26వ తేదీన థియేటర్లకు వచ్చింది. అయితే 65 కోట్ల బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమా, ఆ మార్కును ఇంతవరకూ అందుకోలేదు. ఈ నేపథ్యంలో ఈ సినిమా ఓటీటీలోకి రావడానికి రెడీ అవుతూనే ఉంది. అందుకు సంబంధించిన సన్నాహాలు జరిగిపోతూనే ఉన్నాయి. మార్చి 1వ తేదీ నుంచి ఈ సినిమాను 'హాట్ స్టార్' లో స్ట్రీమింగ్ చేయనున్నట్టుగా తెలుస్తోంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది. బ్రిటీష్ పాలకుల నియంతృత్వ ధోరణి పట్ల నిరసనను వ్యక్తం చేస్తూ, కేరళలోని ఒక ప్రాంతం వారు చేసే పోరాటమే ఈ కథ. ఈ సినిమాలో 'వాలిబన్' పాత్రలో మోహన్ లాల్ కనిపించనున్నారు. సోనాలి కులకర్ణి .. హరీశ్ పేరడీ ఈ సినిమాలో ముఖ్యమైన పాత్రలలో కనిపించనున్నారు. ఓటీటీ వైపు నుంచి ఈ సినిమా ఎలాంటి రిజల్టును రాబడుతుందనేది చూడాలి.





## విభిన్న కథాంశం
# ఒక పథకం ప్రకారం

వినోద్ విజయన్ ఫిలిమ్స్, విహరి సినిమా హౌజ్ బ్యానర్స్ పై సాయిరామ్ శంకర్ , అశీమా నర్వాల్ , శృతీ సోధిలు హీరోహీరోయిన్లుగా ఎన్నో జాతీయ అంతర్జాతీయ అవార్డులు అందుకున్న వినోద్ విజయన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఒక పథకం ప్రకారం'. వినోద్ విజయన్, గార్లపాటి రమేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాన్ని మార్చి లో థియేటర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించింది చిత్రబృందం. ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడుతూ.. 'విభిన్నమైన కథాంశంతో ఈ సినిమా రూపొందింది. ఈ థ్రిల్లర్ సినిమాలో హీరో సాయిరామ్ శంకర్ విభిన్నమైన, పవర్ ఫుల్ అడ్వకేట్ పాత్రలో కనిపిస్తారు. సముద్రఖని పోలీస్ ఆఫీసర్ పాత్రలో అత్యద్భుతంగా నటించారు. గోపిసుందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాకే హైలైట్ గా నిలుస్తుందన్నారు. రాహుల్ రాజ్ అద్భుతమైన రెండు పాటలు అందించగా, సిధ్ శ్రీరాం ఆ పాటలకు ప్రాణం పోశారన్నారు. ఇప్పటికే టిప్స్ మ్యూజిక్ ద్వారా విడుదలై మొదటి పాట 'ఒసారిలా రా' మంచి రెస్పాన్స్ అందుకుందని, డి.ఓ.పి రాజీవ్ రవి, ఆర్ట్ డైరెక్టర్: సంతోష్ రామన్, సౌండ్: ఎస్ రాధా కృష్ణన్, మేకప్: పట్టణం రషీద్, పట్టణం షా, ఇలా ఐదుగురు నేషనల్ అవార్డు విన్నర్స్ ఈ చిత్రానికి టెక్నీషియన్స్ గా పనిచేశారన్నారు.

## దంగల్ అమ్మాయి మృతిపై తల్లిదండ్రుల కన్నీరుకుమున్నీరు



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్'దంగల్' చిత్రంలో నటించి చక్కని గుర్తింపు తెచ్చుకున్నారు సుహానీ భట్నాగర్ . బబితా కుమారిగా ప్రేక్షకులకు చేరువైన ఆమె అరుదైన వ్యాధితో ఇటీవల మృతి చెందారు. దీనిపై తాజాగా ఆమె తల్లి పూజ మీడియాతో మాట్లాడారు. 'మేము సుహానీ వ్యాధి గురించి ఎవరికీ చెప్పలేదు. ఆమెకు ఎంతో సపోర్ట్‌గా ఉండే ఆమిర్ ఖాన్‌కు కూడా దీని గురించి చెప్పలేదు. ఇది కేవలం చర్మ సమస్య అనుకున్నాం. సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించాం. చికిత్స కోసం ఎయిమ్స్‌లో చేర్పించాక.. డెర్మటోమయోసైటిస్ వ్యాధిగా వైద్యులు గుర్తించారు. ఇన్‌ఫెక్షన్ బారిన పడి శ్వాస తీసుకోవడం కష్టంగా మారడంతో ఆమె ప్రాణాలు విడిచింది. సుహానీ చాలా తెలివైన అమ్మాయి. చేసే ప్రతి పనిలో రాణించాలనుకునేది. తను దంగల్ చిత్రం చేయడం వల్ల తల్లిదండ్రులుగా మాకు ఎంతో గుర్తింపు తెచ్చిపెట్టింది. అందరి తల్లిదండ్రుల్లానే మేము మా అమ్మాయిని చూసి చాలా గర్వపడేవాళ్లం' అని ఆమె కన్నీరుమున్నీరైంది.'సుహానీ ఇకలేదన్న వార్త మా మనసుల్ని తీవ్రంగా కలచివేస్తోంది. ఆమె కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. ఆమె లేకుండా 'దంగల్' అసంపూర్ణం. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## రామ్‌చరణ్ సరసన హీరోయిన్‌గా
# జాన్వీకపూర్



రామ్ చరణ్ హీరోగా 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఆర్‌సీ 16 వర్కింగ్ టైటిల్‌తో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కథా చర్చలు, మ్యూజిక్ సిటళట్టింగ్స్ పూర్తయ్యాయి. అయితే ఈ చిత్రంలో హీరోయిన్ ఎవరు? అని కొద్ది రోజులుగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేరు బయటికొచ్చినా ఎక్కువ వినిపించిన పేరు మాత్రం అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్‌దే. రామ్‌చరణ్‌తో జాన్వీ జోడీ కట్టనుందనే వార్త చాలారోజులుగా హల్‌చల్ చేస్తోంది. ఇప్పుడు అదే నిజమైంది. 'ఆర్‌సీ16' చిత్రంలో రామ్‌చరణ్ సరసన హీరోయిన్ గా జాన్వీకపూర్ నటించనుంది. ఈ విషయాన్ని తన తండ్రి బోనీకపూర్ వెల్లడించారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'త్వరలో జాన్వీకపూర్ చరణ్‌తో నటించనున్న చిత్రం త్వరలోనే ప్రారంభం కానుంది' అని స్వయంగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. మ్‌చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో 'గేమ్ ఛేంజర్' చిత్రంలో నటిస్తున్నారు. ఆ షూటింగ్ పూర్తయ్యాక 'ఆర్‌సీ16' ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్ నుంచి ఈ చిత్రం సెట్స్ మీదకెళ్లనుందని టాక్ వినిపిస్తోంది. నేటివిటీ కథాంశంతో రూపొందనున్న ఈ చిత్రం తన కెరీర్‌లో అత్యుత్తమ చిత్రం కానుందని గతంలో చరణ్ తెలిపారు. ఇదొక అద్భుతమైన మట్టి చిత్రమని ఆయన వెల్లడించిన సంగతి తెలిసిందే! జాన్వీకపూర్ 'దేవర' చిత్రంలో టాలీవుడ్‌లో అడుగుపెడుతోంది. ఇది ఆమెకు తెలుగులో రెండో సినిమా కానుంది. అయితే జాన్వీ కపూర్ ఈ చిత్రంలో ఖరారైందని బోనీ కపూర్ వెల్లడించినప్పటి నుంచి రకరకాల కామెంట్లు వినిపిస్తున్నాయి. జాన్వీని హీరోయిన్ గా తీసుకోవడం పట్ల అభిమానులు నిరాశలో ఉన్నారు. ఆమె గ్లామర్ పాత్రలకు తప్ప నెటివిటీ కథలకు సూట్ కాదని కామెంట్లు చేస్తున్నారు. మరో నెటిజన్ అయితే 'ఆమెను ఎందుకు తీసుకున్నావ్ అన్నా.. ఒక్క హిట్ కూడా లేదు.. మార్చేసేయ్.. జాన్వీ కపూర్ వద్దు బాబోయ్' అని కామెంట్స్ చేశారు.

## ఓటీటీ దిశగా మోహన్ లాల్ మూవీ ..

మోహన్ లాల్ కి దేశవ్యాప్తంగా ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పనిలేదు. ఇప్పటికీ ఆయన కొత్తగా కనిపించడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ప్రయోగాలు చేస్తూనే వెళుతున్నారు. ఆయన తాజా చిత్రంగా 'మలైకోట వాలిబన్' రూపొందింది. లిజో జోస్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, జనవరి 26వ తేదీన థియేటర్లకు వచ్చింది.అయితే 65 కోట్ల బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమా, ఆ మార్కును ఇంతవరకూ అందుకోలేదు.

ఈ నేపథ్యంలో ఈ సినిమా ఓటీటీలోకి రావడానికి రెడీ అవుతూనే ఉంది. అందుకు సంబంధించిన సన్నాహాలు జరిగిపోతూనే ఉన్నాయి. మార్చి 1వ తేదీ నుంచి ఈ సినిమాను 'హాట్ స్టార్' లో స్ట్రీమింగ్ చేయనున్నట్టుగా తెలుస్తోంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది. బ్రిటీష్ పాలకుల నియంతృత్వ ధోరణి పట్ల నిరసనను వ్యక్తం చేస్తూ, కేరళలోని ఒక ప్రాంతం వారు చేసే పోరాటమే ఈ కథ. ఈ సినిమాలో 'వాలిబన్' పాత్రలో మోహన్ లాల్ కనిపించనున్నారు. సోనాలి కులకర్ణి .. హరీశ్ పేరడీ ఈ సినిమాలో ముఖ్యమైన పాత్రలలో కనిపించనున్నారు. ఓటీటీ వైపు నుంచి ఈ సినిమా ఎలాంటి రిజల్టును రాబడుతుందనేది చూడాలి.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038